News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :314 | ఖమ్మం | గురువారం డిసెంబర్ 25, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


## నేను తెలంగాణ ప్రజల బాణాన్ని. నన్ను ఎవరో ఆపరేట్ చేసే సీన్ లేదు.

- 2029 లో ఎన్నికలు వస్తాయని భావిస్తున్నా.. అప్పుడు బరిలో ఉంటాం.
- ట్రిపుల్ ఆర్ ప్రాజెక్ట్ లో పెద్దల భూముల కోసం పేదల భూములను బలి పెడుతున్నారు.
- ఎమ్మెల్సీ కవిత



**యాదాద్రి భువనగిరి:** 19 ఏళ్లుగా జాగృతి పేరుతో నేను ప్రజల్లోనే ఉన్నా. ప్రజలకు నేను కొత్త కాదు. బీఆర్ఎస్ తో విబేధాల కారణంగా పెట్టిన సంస్థ కాదు. ఉద్యమకాలం నుంచి మన భాష, యాస మీద పోరాటం చేశాం. బతుకమ్మ, బోనాలు ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా చేసుకునేలా కృషి చేశాం. మేము ఓట్ల కోసం రాలేదు. పల్లెల్లో ఓట్లు ఉంటే పట్నంలో జనం బాట చేశామని ఎమ్మెల్సీ కవిత అన్నారు.ఓట్లప్పుడు మాత్రమే నాయకులు ప్రజల్లోకి వచ్చే సంస్కృతి మారాలి. ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించిన నోటీసులు ఊహాజనితమే. దాని పై నేను మాట్లాడలేను. నేను తెలంగాణ ప్రజల బాణాన్ని. నన్ను ఎవరో ఆపరేట్ చేసే సీన్ లేదు. బీఆర్ఎస్ లో ఎప్పుడు నేను కీలకంగా లేను. టీచర్ ను కూడా ట్రాన్ ఫర్ చేయించుకోలేకపోయాను. నేను పొజిషన్ లో ఉన్న ఐదేళ్లు కూడా నిజామాబాద్ కే పరిమితమయ్యాను. బీఆర్ఎస్ సమయంలోనే ఇక్కడి రైతులకు బేడీలు వేశారని తెలిసింది. అప్పుడు నేను బీఆర్ఎస్ లో ఉన్నాను కాబట్టి ఆ పాపంలో నాకు భాగం ఉన్నట్లే. ఐతే ఓ మంత్రి వాహనాన్ని అడ్డుకున్నందుకు రైతులకు పట్టుబట్టి బేడీలు వేయించారని చెబుతున్నారు. ఏదీ ఏమైనా ప్రజలకు అన్యాయం జరిగింది. అందుకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు.ఐతే ఇప్పుడు ప్రజలు నా మాట నమ్మకపోవచ్చు. కానీ నా ప్రవర్తనను బట్టి తెలుస్తుంది.

వివరాలు 2లో..



## మా సర్పంచులు
# చీరి చింతకు కడ్తరు

- 2029లో 2/3 వంతు స్థానాలతో కాంగ్రెస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకొస్తా
- సర్పంచులు అభివృద్ధికి కృషి చేయాలి
- చిన్న గ్రామాలకు రూ.5 లక్షలు.. పెద్ద గ్రామాలకు రూ.10 లక్షలు ఇస్తా
- కొడంగల్ నియోజకవర్గ సర్పంచుల సన్మాన సభలో సీఎం రేవంత్‌రెడ్డి

### నిన్న బయటికి వచ్చి తోలు తీస్త అంటవా

తూ.. వాని పాపాన వాడు పోతడనుకున్న
మాజీ సీఎం మాట్లాడే మాటలేనా అవి
రా బిడ్డా రా.. నేను రెడీగా ఉన్న
**పేడమూతి బోడి లింగం**
**నువ్వు కూడా మాట్లాడుతావ్**
అయ్యపేరు చెప్పి బతికేటోనివి నువ్వు కేటీఆర్
కొడంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. పంతాలు వీడి పార్టీలకు అతీతంగా.. కక్షలకు తావులేకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం. రాష్ట్రంలోని 12,706 మంది సర్పంచులకు ఇదే సూచన చేస్తున్నా. చిన్న గ్రామాలకు రూ.5 లక్షలు, మేజర్ పంచాయతీలకు రూ.10 లక్షలు... సీఎం నిధుల నుంచి నేరుగా సర్పంచులకే అందిస్తా. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులకు ఇవి అదనం.

## కర్ణాటకలో ఘోర బస్సు ప్రమాదం..


### ట్రావెల్ బస్సును ఢీకొన్న లారీ.. మంటల్లో ప్రయాణికులు సజీవదహనం



ఘోర బస్సు ప్రమాదం..అర్ధరాత్రి ఢీకొన్న బస్సు, లారీ.. ఒక్కసారిగా చెలరేగిన మంటలు.. ప్రయాణికులు హాహాకారాలు.. మంటల్లో ప్రయాణికులు సజీవం దహనం.. కర్నూల్ బస్సు ప్రమాద ఘటన మరువక ముందే మరో ఘోర ప్రమాదం..

కర్ణాటకలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. గురువారం (డిసెంబర్ 25న) తెల్లవారు జామున కర్ణాటకలోని శివమొగ్గలో ట్రావెల్ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 17 మంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు. బెంగళూరునుంచి గోకర్ణకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సును లారీ ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదంలో ట్రావెల్ బస్సు పూర్తిగా కాలిపోయింది. నిద్రలోనే ప్రయాణికులు మంటల్లో కాలిపోయారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 32 మంది ఉన్నట్లు తెలుస్తోంది.

## ఢిల్లీ లో రెండు రోజులుంటే నాకు ఇన్ఫెక్షన్స్ వస్తాయి నితీన్ గడ్కారీ



న్యూ ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీ లో గాలి కాలుష్యం విపరీతంగా ఉంటుంది. ప్రపంచంలో అత్యంత గాలి కాలుష్య నగరాల్లో ఢిల్లీ మొదటి స్థానంలో ఉంటుంది. తాజాగా ఢిల్లీ వాయు కాలుష్యం పై కేంద్ర రవాణాశాఖా మంత్రి నితిన్ గడ్కారీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లో ఉంటే తనకు ఇన్ఫెక్షన్స్ వస్తాయని గడ్కరీ వ్యాఖ్యానించారు. ఉదరు మహూర్కర్ రాసిన మై ఐడియా ఆఫ్ నేషన్ ఫస్ట్ %-% రీడిఫైనింగ్ అన్‌లార్డు నేషనలిజం పుస్తకావిష్కరణ కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ ఢిల్లీ లో రెండు రోజులుంటేనే అక్కడున్న గాలి కాలుష్యానికి నాకు ఇన్ఫెక్షన్లు వస్తున్నాయి అన్నారు. ఈ రోజు నిజమైన జాతీయవాదం ఏదైనా ఉంటే అది దిగుమతుల్ని తగ్గించడం, ఎగుమతుల్ని పెంచడంలో ఉంది. నేను కేవలం రెండు రోజులే ఢిల్లీ లో ఉంటాను, కాలుష్యానికి ఇన్ఫెక్షన్లు వస్తున్నాయి అని తెలిపారు. ఎందుకు ఢిల్లీ కాలుష్యంతో ఎందుకింత బాధపడుతుంది?, నేను రవాణామంత్రిగా చెబుతున్నాను.

వివరాలు 2లో..

## నెల రోజుల్లో పంచాయతీలకు నిధులివ్వాల్సిందే.!

**కరీంనగర్:**నెల రోజుల్లో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో కలిసి హైదరాబాద్ లో పరేడ్ నిర్వహిస్తామని హెచ్చరించారు. నిధులను మంజూరు చేసిన తరువాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ సాకుతో నిధుల


వివరాలు 2లో..



## ఇస్రో చరిత్రలో మరో మైలురాయి..

### LVM-3M6 రాకెట్ ప్రయోగం సక్సెస్

- నింగిలోకి అతిపెద్ద కమ్యూనికేషన్ శాటిలైట్
- అంతరిక్షం నుంచి నేరుగా మొబైల్‌కు ఇంటర్నెట్
- ఢీకొనే ముప్పు తప్పించేందుకు 90 సెకన్ల పాటు నిలిపివేత
- తర్వాత విజయవంతంగా ప్రయోగం



న్యూఢిల్లీ: ఇస్రో చరిత్రలో మరో మైలురాయి.. ఇస్రో ప్రయోగించిన బ్లూబర్డ్ బ్లాక్ 2 మిషన్ సక్సెస్ అయింది. బ్లూబర్డ్ బ్లాక్ 2 శాటిలైట్?ను మోసుకెళ్తున్న ఎల్ వీఎం3 ఎం రాకెట్ ను భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) రోదసిలోకి పంపింది. బుధవారం(డిసెంబర్24) ఉదయం 8.55 గంటలకు శ్రీహరికోట స్పేస్ నుంచి ఎల్ వీఎం3 ఎం6 రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లింది. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ఎల్ వీఎం3 ఎం6 రాకెట్ బ్లూబర్డ్ బ్లాక్ 2 శాటిలైట్ ను నింగిలోకి మోసుకెళ్లింది. ఈ శాటిలైట్ నుదిగువ భూకక్ష్యలో దీనిని ప్రవేశపెట్టింది. అమెరికాకు చెందిన ఏఎస్ టీ స్పేస్ మొబైల్ సంస్థ డెవలప్ చేసిన 6500 కిలోల బరువున్న బ్లూబర్డ్ బ్లాక్2 శాటిలైట్ కమ్యూనికేషన్స్ శాటిలైట్. అత్యంత బరువైన కమర్షియల్

వివరాలు 2లో..

## 'జలద్రోహం'పై సర్కారును ఎండగడతాం

### శపథాలు చేయడం.. వెనక్కి తగ్గడం సీఎంకు అలవాటే: కేటీఆర్



కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు జలద్రోహం చేస్తోందని.. వచ్చే శాసనసభ సమావేశాల్లో, జనసభల్లో, ప్రతిచోటా కాంగ్రెస్ సర్కారును ఎండగడతామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందించారు. "రాజకీయ శపథాలు చేయడం.. తీరా సమయం వచ్చాక పత్తా లేకుండా పోవడం సీఎం రేవంత్‌రెడ్డికి వెన్నతోపెట్టిన విద్య.

వివరాలు 2లో..

## ఓలా, ఉబర్‌కు పోటీగా భారత్ ట్యాక్సీ

### నో కమీషన్- లాభాలన్నీ డ్రైవర్లకే అమిత్ షా




హరియాణా, డిసెంబర్ 24: ఓలా, ఉబర్‌కు పోటీగా త్వరలోనే భారత్ ట్యాక్సీ సర్వీసును ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. ఇందులో వచ్చే లాభాలను డ్రైవర్లకు పంచే విధంగా ఈ పథకాన్ని తీసుకువచ్చినట్లు వివరించారు.

వివరాలు 2లో..

# మా సర్పంచులు చీరి చింతకు కడ్తరు

- మొదటి పేజి తరువాయి

కేంద్రం నుంచి రూ.3 వేల కోట్లు తెచ్చే బాధ్యత నాది. హామీలు నెరవేర్చి.. గ్రామాలను అభివృద్ధి చేసుకోండి. సీఎం కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో, ఇప్పుడు 7,335 సర్పంచి స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు గెలిచినా వారికి బుద్ధిరావడం లేదు.

**మీ గాండ్రింపులు, బెదిరింపులకు భయపడేది లేదు**

రెండేళ్ల తర్వాత బయటకు వచ్చిన కేసీఆర్.. ఏం మాట్లాడతారో అనుకుంటే.. సోయిలేని మాటలు, స్థాయిలేని విమర్శలు చేస్తున్నారు. నలభై ఏళ్ల అనుభవంతో మాట్లాడే మాటలేనా అవి? పది మందిని వెనకేసుకుని మాట్లాడటం కాదు.. అసెంబ్లీకి రండి.. ఏ అంశమైనా చర్చించేందుకు సిద్ధం. కాళేశ్వరంపై చర్చిద్దామా? కృష్ణా, గోదావరి జలాలపైనా? లేకపోతే టెలిఫోన్ ట్యాపింగ్‌పైనా? మీ గాండ్రింపులు, బెదిరింపులకు భయపడేది లేదు. మాకు మాటలు రాక కాదు. మర్యాదగా మాట్లాడుతున్నాం అంతే. రియల్ ఎస్టేట్‌ను బ్రోకర్ దందా అంటున్నారు. ఇదేం దుబాయ్ పాస్‌పోర్టు దందా కాదు. నేనేం పాస్‌పోర్టు దందా చేయలేదు. మా జోలికి వస్తే మా కార్యకర్తలు ఊరుకోరు. తన భర్త ఫోన్ ట్యాప్ అయిందని సొంత చెల్లే చెబుతుంటే సమాధానం చెప్పలేని కేటీఆర్ నాకు సవాలు విసురుతున్నారు. ఆస్తికోసం సొంత చెల్లినే మెడపట్టి బయటకు పంపినోళ్లు కూడా మాట్లాడుతున్నారు. నేనేమీ అయ్యపేరు చెప్పి మంత్రి పదవి తీసుకోలేదు. కష్టపడి పైకొచ్చా. జడ్పీటీసీ సభ్యుడు, ఎమ్మెల్యే, ఎంపీ.. ఇలా ఒక్కో మెట్టు ఎదిగి ఈ స్థాయికి వచ్చా. ఆరడుగులుంటారు ఒకాయన.. ఆయనకు తలకాయ మాత్రం పనిచేయదు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు.

**పాలమూరు ప్రాజెక్టులను అడ్డుకున్నారు..**

తొడుక్కోవడానికి చెప్పులు, వేసుకోవడానికి మంచి బట్టలు లేని వాళ్లకు రూ.వేల కోట్ల ఆస్తులు వచ్చాయి తప్ప పాలమూరుకు నీళ్లు రాలేదు. ఒకరికి ఎర్రవల్లిలో వెయ్యి ఎకరాల ఫాంహౌస్, మరొకరికి జన్వాడలో వంద ఎకరాల ఫాంహౌస్, అల్లుడికి మొయినాబాద్ ఫాంహౌస్‌లు వచ్చాయి. టీవీలు, పేపర్లు, వేల కోట్ల ఆస్తులు వచ్చాయి. కానీ పాలమూరులో ఒక్క ప్రాజెక్టు పూర్తిచేయలేదు. 2009లో పాలమూరు ప్రజలు కేసీఆర్‌ను ఎంపీని చేశారు. ప్రాజెక్టులు పూర్తిచేసి బీడు భూములకు నీళ్లిస్తారనుకొంటే పడావు పెట్టారు. పాలమూరు-రంగారెడ్డి, కేఎల్ఐ, ఎస్ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, మక్తల్-కొడంగల్-నారాయణపేట.. ఇలా దేనినీ పూర్తిచేయలేదు.

**వచ్చే విద్యా సంవత్సరం నుంచి అల్పాహారం**

చదువొక్కటే మన జీవితంలో మార్పు తెస్తుంది.. వెలుగు నింపుతుంది. పిల్లలను చదివించండి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అల్పాహారం అందించే బాధ్యత నాది. గడిచిన రెండేళ్లలో రేషన్‌కార్డులు, పేదవారికి సన్నబియ్యం, రూ.9 వేల కోట్ల రైతుభరోసా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, కోటిమంది మహిళలకు చీరలు.. ఇలా ఎన్నో చేశాం. సంక్షేమ పథకాలు ఎవరికి అందకున్నా సర్పంచులు అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తేవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, పరిగి, చేవెళ్ల, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, మనోహర్‌రెడ్డి, నారాయణ పేట, వికారాబాద్ జిల్లాల గ్రంథాలయ సంస్థల ఛైర్మన్లు వార్ల విజయ్‌కుమార్, రాజేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేక నిధులతో పంచాయతీలకు ఆర్థిక భరోసా**
**సీఎం హామీతో పాలకవర్గాల్లో ఆశలు**

తెలంగాణలోని పెద్ద పంచాయతీలకు రూ.10 లక్షలు, చిన్న పంచాయతీలకు రూ.5 లక్షల చొప్పున ప్రత్యేక అభివృద్ధి నిధులను ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం చేసిన ప్రకటనపై రాష్ట్రంలోని పంచాయతీల పాలకవర్గాల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. ఆ నిధుల ద్వారా ఆర్థికంగా బాసట లభిస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో 86 శాతం చిన్న పంచాయతీలు, 14 శాతం మేజర్ పంచాయతీలున్నాయి. ప్రస్తుతం గ్రామ పంచాయతీలకు జనాభా ప్రాతిపదికన తలసరి రూ.1,670 చొప్పున 15వ ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు వస్తున్నాయి. స్థిరాస్తి వ్యాపారాలు జరిగే మేజర్ గ్రామ పంచాయతీల్లో మినహా ఇతర చోట్ల పంచాయతీలకు ఆదాయ వనరులు పెద్దగా లేవు. దీంతో అవి ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. జాతీయ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ పథకాల కింద వచ్చే నిధులను అభివృద్ధి పనులకు, నిర్మాణాలకు వెచ్చిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులతో పంచాయతీల అవసరాలు తీరడం లేదు. పంచాయతీల్లో పనులు పెరిగినా అదనపు సిబ్బందిని నియమించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ట్రాక్టర్ రుణాలకు వడ్డీలు కట్టలేని, డీజిల్ కొనలేని పరిస్థితులు నెలకొన్నాయి. పారిశుద్ధ్య నిర్వహణ, వీధిదీపాలు, నర్సరీలు, మంచినీటి నిర్వహణకు నిధుల కొరత ఉంది. పాలకవర్గాలకు ఎన్నికల్లో జాప్యం వల్ల 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు రూ.2 వేల కోట్లు విడుదల కాలేదు. మరోవైపు రెండేళ్లుగా రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రావడంలేదు. దీంతో పంచాయతీల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఈ నేపథ్యంలో సీఎం ప్రకటించిన నిధులతో పంచాయతీల అవసరాలు కొంత మేరకు తీరే అవకాశం ఉందని నూతన సర్పంచులు భావిస్తున్నారు.

# నేను తెలంగాణ ప్రజల బాణాన్ని. నన్ను ఎవరో ఆపరేట్ చేసే సీన్ లేదు.

- మొదటి పేజి తరువాయి

కానీ దానికి కొంచెం సమయం పట్టవచ్చు. బీఆర్ఎస్ నుంచి నన్ను ఎందుకు సస్పెండ్ చేశారో నాకు కూడా కారణం తెలియటం లేదు. ఉరి వేసే వ్యక్తి కి కూడా కారణం చెబుతారు. కానీ నన్ను మాత్రం ఏమీ అడగకుండానే సస్పెండ్ చేశారు. నా ఆత్మగౌరవం విషయంలో ఎట్టి పరిస్థితుల్లో కాంప్రమైజ్ కాలేను. నేను ఏ తప్పు చేయలేదు. పార్టీ కూడా నన్ను కారణం అడగలేదు. 2029 లో ఎన్నికలు వస్తాయని భావిస్తున్నా. అప్పుడు కచ్చితంగా మేము బరిలో ఉంటాం. సాయుధ రైతాంగ పోరాటం, భూదాన్ ఉద్యమానికి నెలవైన జిల్లా భువనగిరి. భువనగరి కోటను ఎన్నో సార్లు ఎందరో ఆక్రమించాలని భావించనప్పటికీ ప్రజలు మాత్రం మంచి పరిపాలన అందించే వారికే అవకాశం ఇచ్చారు. భువనగిరి జిల్లాకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఎవరెస్ట్ ఎక్కిన వారికి కూడా భువనగిరి కోట మీద ట్రైయినింగ్ ఇచ్చారు. కుమ్మరి వాడలో మొల్లమంబా గారి విగ్రహాన్ని సందర్శిస్తాం.

ఆమె అంటే నాకు ప్రత్యేక అభిమానం. మహిళలు చదువుకోలేని సమయంలో కవిగా రామాయణం రాసి ఆమెను ఆమె ప్రూవ్ చేసుకున్నారు. ఆలేరు, భువనగిరి ప్రాంతంలో నీటి కరువు చాలా ఉండేది. తెలంగాణ వస్తే నీటి పారుదల రంగం ముందుకు పడుతుందని ఆశతో ఇక్కడ ప్రజలు తెలంగాణ కోసం ఉద్యమించారు. తెలంగాణ వచ్చాక మేము పార్లమెంట్ లో ఎయిమ్స్ కావాలని ఫైట్ చేశాం. మనకు నిమ్స్ నే ఎయిమ్స్ గా మార్చారు. దేశంలోనే తొలి బ్రౌన్ ఫీల్డ్ ఎయిమ్స్ ఇది. దాదాపు 2015 నుంచి ఇప్పటి వరకు కూడా ఇక్కడ ఎమర్జెన్సీ మందులు లేని పరిస్థితి ఉంది. కేంద్రం నుంచి రూ. 750 కోట్లు వచ్చినప్పటికీ భవన నిర్మాణాలను కాంట్రాక్టర్ లేట్ చేస్తున్నాడని చెబుతున్నారు. దీని పై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కాంట్రాక్టర్ ను పిలిచి మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నా. ఎయిమ్స్ ద్వారా చాలా జాబ్స్ వచ్చే అవకాశం ఉంది. ఆ జాబ్స్ లో స్థానికులకే 80 శాతం వచ్చేలా మంత్రి చేయాలి. ఎయిమ్స్ విజిట్ చేసిన సందర్భంగా నేను రెండే అంశాలు డిమాండ్ చేశాను. భవనాలను త్వరగా పూర్తి చేయటంతో పాటు స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు వచ్చేలా చేయాలి. ఇక ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలని మేము భువనగిరిలో ఆందోళన చేపట్టాం. ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకుండా పేద విద్యార్థులకు రేవంత్ రెడ్డి ద్రోహం చేస్తున్నాడు. ఫీజు కట్టని విద్యార్థులను కాలేజీల్లో యాజమాన్యం అవమానిస్తోంది. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం మండలిలో నేను ప్రభుత్వాన్ని నిలదీశానని అన్నారు.

దానికి ముఖ్యమంత్రి స్పందిస్తూ నెల నెల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తామని చెప్పారు.

**కానీ అన్ని మాటలు తప్పినట్లే ఈ విషయంలోనూ మాట తప్పారు.**

భువనగిరి ఎల్మమ్మ వారిని మేము దర్శించుకున్నాం. అమ్మ వారి దయ వల్ల ఈ ప్రాంతంలో నేతలకు బుద్ధి రావాలని కోరుకుంటున్నా. భువనగిరి మున్సిపాలిటీ లో ఉన్న రాయగిరి ప్రజల పరిస్థితి దయనీయం. ఇప్పటికే ఆరేడు ప్రాజెక్ట్ ల కోసం ఈ ప్రాంతం ప్రజలు తమ భూములు ఇచ్చారు. మళ్లీ ట్రిపుల్ ఆర్ కోసం వారి భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉగ్రూతలూగి ఇక్కడి ప్రజలకు న్యాయం చేస్తానని మాట ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఆయన ప్రజలకు ఇచ్చిన హామీని మర్చిపోయారు. కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కూడా ప్రజలకు మాట ఇచ్చి ఇప్పుడు పట్టించుకోవటం లేదని అన్నారు.

అసలు రింగ్ రోడ్డు అంటే పట్టణాల చుట్టూ నుంచి వెళ్లేది. కానీ ట్రిపుల్ ఆర్ విషయంలో మాత్రం దాని విరుద్ధంగా చేస్తున్నారు. భువనగిరి, ఆలేరు, చౌటుప్పల్ ఇలా చాలా ప్రాంతాల్లో ఈ రోడ్డు ఊర్లో నుంచి వెళ్తోంది ట్రిపుల్ ఆర్ ఉత్తర, దక్షిణ ప్రాంతంలో ఇప్పటికే మూడు నాలుగు సార్లు ఆలైన్ మెంట్ మార్చారు. మేము నేషనల్ హై వే వాళ్లను అడిగినప్పుడు వాళ్లు శాటిలైట్ మ్యాప్ ద్వారా సర్వే చేస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మున్సిపాలిటీల్లో ప్రజలకు ఇబ్బంది ఉండదని, దీన్ని మార్చటం సాధ్యం కాదని అన్నారు. కానీ నాయకుల అవినీతి కోసం ఆలైన్ మెంట్ ను చాలా సార్లు మార్చారు. ట్రిపుల్ ఆర్ ప్రాజెక్ట్ ఉన్న8 జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉందని అన్నారు.

పెద్దల భూములను రక్షించేందుకు పేదల భూములను బలి పెడుతున్నారు. ఈ అవినీతిలో భాగమైన వారి పేర్లు చెబితే నన్ను బద్నాం చేస్తున్నారు. ఇన్నిసార్లు ఆలైన్ మెంట్ మార్చవద్దని హైకోర్టు ఆర్డర్ కూడా ఉంది. ఇప్పుడైనా సరే ముఖ్యమంత్రి జోక్యం చేసుకోని పేదలకు అన్యాయం జరగకుండా చూడాలి. నితిన్ గడ్కరీ కూడా ఈ ప్రాజెక్ట్ మున్సిపాలిటీలో నుంచి పోదు అన్నారు. బీజేపీ ఎంపీలు 9 మంది సంతకం చేసిన తర్వాత కూడా ఆలైన్ మెంట్ మార్చుతున్నారు. దీని పై జాగృతి తరఫున ఆన్ లైన్ మూమెంట్ చేస్తాం. బాధిత రైతులతో జనవరి 5 న హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తాం. ఇక ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్ లో బస్వాపూర్ చిన్న చెరువుగా ఉండే. కానీ రీ డిజైన్ లో భాగంగా చుట్టుపక్కల గ్రామాలను కలుపుకొని 5 వేల ఎకరాలు సేకరించారు. 11.7 టీఎంసీ కెపాసిటీ పెంచారు. కానీ నిర్మాణం, నీళ్లు ఇచ్చే విషయంలో ఫోర్స్ పుల్ గా పనిచేయలేదు. ఇప్పటి వరకు కెనాల్స్, డిస్ట్రిబ్యూటరీ ఛానెల్స్ పూర్తి కాలేదు. చుక్క నీరు కూడా రాలేదు. పైగా ఊట కారణంగా అక్కడున్న పొలాలకు నీళ్లు వస్తున్నాయి. ఇక్కడి ప్రజలకు సరైన పరిహారం అందలేదు. పైగా 96 ఎకరాలను ఎలాంటి పరిహారం ఇవ్వకుండా తీసుకున్నారు. ప్రజాస్వామ్య దేశంలో కళ్ల ముందు ఇంతటి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోలేం. కలెక్టర్ గారు చొరవ చూపి 96 ఎకరాల రైతులకు కూడా పరిహారం అందించాలని అన్నారు.

ఆలేరు లో 30 పడకల హాస్పిటల్ ను 100 పడకలుగా మార్చాలని 40 ఏళ్లుగా డిమాండ్ ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏ ప్రభుత్వం వచ్చినా సరే ఈ హాస్పిటల్ మాత్రం కట్టించలేదు. అయిన సరే ఈ పార్టీలను భరిస్తున్న ఆలేరు ప్రజలకు మాత్రం నా సెల్యూట్. ఈ ప్రాంతం హై వే కావటంతో హెవీ లోడ్ వెహికిల్స్ వస్తూ ప్రమాదాలు జరుగుతున్నాయి. చాలా మంది ప్రాణాలు పోతున్నాయి. వెంటనే ఇక్కడ 100 పడకల హాస్పిటల్ ను కట్టాలి. ఆలేరు- జనగాం మధ్యలో కొత్త బ్రిడ్జి ని వెంటనే నిర్మించాలని అన్నారు.

# ఓలా, ఉబర్‌కు పోటీగా భారత్ ట్యాక్సీ

- మొదటి పేజి తరువాయి

వినియోగ దారులకు సౌకర్యంతో పాటు, డ్రైవర్లకు అదనపు ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. హరియాణా పంచకులలో జరిగిన సహాకారి సమ్మేళన్?లో మాట్లాడిన ఆయన ఈ మేరకు ప్రకటించారు. కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో త్వరలోనే భారత్ ట్యాక్సీ సర్వీసును ప్రారంభించ బోతున్నాం. ఇందులో వచ్చే లాభమంతా డ్రైవర్లకే దక్కుతుంది. దీంతో అటు వినియోగ దారులకు సౌకర్యంతో పాటు, డ్రైవర్లకు ఆదాయం పెరుగుతుంది అని ఆయన అన్నారు. మరో వైపు యాప్ ఆధారిత ట్యాక్సీ సర్వీసుల పై కొన్ని సంవత్సరాలుగా వినియోగదారుల నుంచి అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ధరలు, క్యాన్సిలేషన్లతో పాటు తమ ఆదాయం నుంచి కంపెనీలు 25 శాతం వరకు కమీషన్ తీసుకోవడం పై డ్రైవర్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. వీటన్నింటికీ చెక్ పెట్టేలా కేంద్రం భారత్ ట్యాక్సీని తీసుకొస్తోంది. ఇందులో నమోదు చేసుకున్న ట్యాక్సీ డ్రైవర్లు ఎలాంటి కమీషన్ చెల్లించాల్సిన అవసరం లేకుండా కేవలం మెంబర్ షిప్ కింద స్వల్ప మొత్తం ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. కాగా, ఇప్పటికే ప్రైవేటు సంస్థలను సవాల్ చేసేలా ఈ సహకార ట్యాక్సీని కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ, నేషనల్ ఇ-గవర్నెన్స్ డివిజన్ అభివృద్ధి చేసింది. పైలట్ ప్రాతిపదికన దిల్లీ లో తొలుత 650 మంది సొంతవాహనాలు కలిగిన డ్రైవర్లు ఈ సేవలను ప్రారంభించారు. పైలట్ ప్రాజెక్ట్ విజయవంత మైతే ఆ తర్వాత దేశవ్యాప్తంగా అందుబాటు లోకి తీసుకురానున్నారు. 2026 మార్చి నాటికి మెట్రో నగరాల్లో ఈ భారత్ ట్యాక్సీ సేవలు అందుబాటులో ఉండేలా కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2030 నాటికి లక్ష మంది డ్రైవర్లను ఈ ప్లాట్‌ఫామ్‌లో భాగం చేయాలని అంచనా వేస్తోంది. 2025 జూన్‌లో ఏర్పాటు చేసిన సహకార్ ట్యాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్ కింద ఈ ట్యాక్సీ సేవలు అందనున్నాయి. ఈ సహకార్ ట్యాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్‌లో గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (అమూల్), ఇఫ్కో, క్రిబ్కో, నాఫెడ్, ఎన్‌డీడీబీ, ఎన్‌సీఈఎల్, ఎన్‌సీడీసీ, నాబార్డులు ప్రమోటర్లుగా ఉన్నాయి. ఈ సంస్థ బోర్డులో ఇద్దరు డ్రైవర్లకు ప్రాతినిధ్యం ఉంటుంది. ఓలా, ఉబర్, ర్యాపిడో మాదిరి కార్లు, ఆటోలు, బైక్‌ల ద్వారా ప్రయాణాల కోసం బుక్ చేసుకునే వీలును ఇది కల్పిస్తుంది. గుజరాత్ లోనూ డ్రైవర్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతోందని సహకార్ ట్యాక్సీ కో-ఆపరేటివ్ లిమిటెడ్ ఛైర్మన్ జయేన్ మెహతా వెల్లడించారు. భారత్ ట్యాక్సీ యాప్‌లో ఇప్పటి వరకు 51,000 మంది డ్రైవర్లు నమోదైనట్లు తెలిపారు. యాప్ ను సులువుగా వాడే వీలు, రుసుముల్లో పారదర్శకత, వాహన ట్రాకింగ్, బహుళ బాషల్లో వివరాల లభ్యత, నిరంతర వినియోగదారు

సేవలు, భద్రతకు ప్రాధాన్యం లాంటి ప్రత్యేకతలు భారత్ ట్యాక్సీ యాప్‌లో ఉన్నాయని వివరించారు. సున్నా కమీషన్ విధానం ద్వారా డైవర్లు ప్రతి ఒక్క రైడ్ పై పూర్తి ఛార్జీని ఆదాయంగా పొందుతారు. ఇంకా సహకార సంఘానికి వచ్చే లాభాలను కూడా డ్రైవర్లకు నేరుగా పంచుతారు. ఈ సహకార్ ట్యాక్సీ గురించి గతంలోనే కేంద్ర సహకార మంత్రి అమిత్ షా ప్రకటించారు. సహకార సంఘాల మాదిరిగా ఇది పనిచేస్తుందని, ఇందులో నమోదు చేసుకున్న డ్రైవర్లకు మేలు చేకూరుతుందని అప్పట్లో చెప్పారు. టూవీలర్, ఆటోలు, ఫోర్ వీలర్లు సహకార్ ట్యాక్సీలో భాగంగా సేవలందిస్తాయని వివరించారు. ఇందులోని లాభాలన్నీ ఏ ఒక్క కంపెనీకో పరిమితం కాకుండా డ్రైవర్లకు లబ్ధి చేకూరుతుందని మంత్రి అన్నారు.

## ఇస్రో చరిత్రలో మరో మైలురాయి..
## LVM-3M6 రాకెట్ ప్రయోగం సక్సెస్

- మొదటి పేజి తరువాయి

ఉపగ్రహాల్లో బ్లూబర్డ్ 2 ఒకటి. తొలిసారి భారీ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపింది ఇస్రో. బాహుబలి(LVM-3M6 )రాకెట్ ప్రయోగం సక్సెస్ తో శ్రీహరికోటలో శాస్త్రవేత్తలు సంబరాలు చేసుకున్నారు.

## నెల రోజుల్లో పంచాయతీలకు నిధులివ్వాల్సిందే.!

- మొదటి పేజి తరువాయి

విడుదలలో జాప్యం చేస్తే కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సర్పంచులను గెలిపించిన గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. కరీంనగర్ లోని రేకుర్తి శుభం గార్డెన్స్ లో బీజేపీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ మద్దతుతో గెలిచిన సర్పంచులను, ఉప సర్పంచులను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.సర్పంచ్, ఉప సర్పంచ్ అంటే పదవి కానే కాదు. ప్రజలు మీకిచ్చిన బాధ్యత మాత్రమేనని గుర్తుంచుకోవాలి. ప్రజలకు ఆపదొస్తే, కష్టమొస్తే ఆదుకునే తండ్రి బాధ్యత సర్పంచ్ లదే. డాక్టర్లు, అధికారులతో సత్సంబంధాలు పెంచుకోవాలి. మీ గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి ముందుండాలి. చిరునవ్వుతో పలకరించడమే కాకుండా నడక, నడతలో మంచి తనం ఉండాలి. బీజేపీ గ్రామ సర్పంచ్ అంటేడ ఇతర గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా తీసుకునేలా వ్యవహరించాలి. బాసిజం చేయాలని చూస్తే ప్రజల్లో వ్యతిరేకత మొదలైనట్లేనని గుర్తుంచుకోండి.అడ్డగోలు హామీలిస్తే ఇబ్బందుల్లో పడతారు. గ్రామాల్లో మొదట చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి. గత రెండేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు నయాపైసా ఇయ్యలే. రాబోయే కాలంలో నిధులిస్తుందనే నమ్మకం కూడా లేదు. అంతో ఇంతో నిధులిచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసేది కేంద్రమే. పార్టీ గుర్తుతో ఎన్నికల్లోకి వెళితే కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదు. ఈ విషయం తెలిసే పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా పంచాయతీ ఎన్నికలు నిర్వహించి గెలిచిన వాళ్లంతా కాంగ్రెసోళ్లేనని గంప కింద కమ్మేస్తోంది.

ఇకపై బీజేపీ సర్పంచులున్న 108 గ్రామాల అభివృద్ధికి నా మొదటి ప్రాధాన్యత. ఇతర గ్రామాలకు ఆదర్శంగా ఆయా గ్రామాలను తీర్చిదిద్దుతా. ఎంపీ లాడ్స్ తోపాటు సీఎస్సార్ ఫండ్స్ తీసుకొస్తా. ప్రతి గ్రామంలో ఒక వాటర్ ప్లాంట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నా. ప్రతి స్కూల్ లో టాయిలెట్లను నిర్మిస్తాం. ప్రతి గ్రామంలో విద్య, వైద్యం నా తొలి ప్రాధాన్యత. అతి త్వరలో 9వ తరగతి చదివే విద్యార్థులకు సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేయిస్తా. ప్రైవేట్ ఆసుపత్రుల్లో లేని పరికరాలను కూడా కరీంనగర్, వేములవాడ, హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందజేసిన. ఇకపై బీజేపీ సర్పంచ్ లు గెలిచిన గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కోసం అవసరమైన మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందిస్తా.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. మేం మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందించేందుకు సిద్ధంగా ఉన్నా. అయితే తగిన సిబ్బందిని నియమించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.ఈ రాష్ట్ర ప్రభుత్వానికి డెడ్ లైన్ ఇస్తున్నా. రాబోయే నెల రోజుల్లో గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలి. ఎలక్షన్ కోడ్ రాక ముందే నిధులు రిలీజ్ చేయాలి. ఆ తరువాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లోకి వెళ్లాలని డిమాండ్ చేస్తున్నా. ఎన్నికల సాకుతో తపా?ంచుకోవాలనుకుంటే మాత్రం బీజేపీ పక్షాన తగిన గుణపాఠం చెబుతాం. కాంగ్రెస్ సర్కార్ ను నిద్రపోనివ్వం. ప్రభుత్వ మెడలు వంచి పంచాయతీలకు నిధులిచ్చేదాకా పోరాడతాం. గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర నిధులను డైవర్ట్ చేసి పంచాయతీలను సర్వనాశనం చేసింది. ఈసారి ఆ పరిస్థితి రాకూడదంటే కేంద్ర నిధులతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా పంచాయతీలకు నిధులిచ్చేదాకా పోరాడతాం. ఈ విషయంలో బీజేపీతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచులు కూడా కలిసి రావాలని కోరుతున్నా. సర్కార్ మెడలు వంచి నిధులు తీసుకొచ్చే బాధ్యతను రామచంద్రరావు నాయకత్వంలో బీజేపీ తీసుకుంటుంది.

బీజేపీ సర్పంచులన్న గ్రామాలతోపాటు మిగిలిన గ్రామాల అభివృద్ధి విషయంలోనూ సహకరిస్తా. ఆయా గ్రామాల్లో గెలిచిన సర్పంచులు సైతం ఇగోలను పక్కనపెట్టి అభివృద్ధి విషయంలో కలిసి రావాలి. బీజేపీ పక్షాన గెలిచిన సర్పంచులు సైతం తమ గ్రామాల్లో ప్రత్యర్థి పార్టీలు బలపర్చిన అభ్యర్థులను కలుపుకుపోవాలి. అందరూ కలిసి గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలి.

గెలిచిన వాళ్లే కాదు,పార్టీ కోసం పోటీ చేసి ఓడిపోయిన నాయకులకు కూడా అభినందనలు చెబుతున్నా. పార్టీ బలపర్చిన అభ్యర్థులంతా గెలిపించుకునేందుకు పార్లమెంట్ కు వెళ్లకుండా అమిత్ షా నుండి అనుమతి తీసుకుని కరీంనగర్ లో మకాం వేసి ఏం చేశానో మీకు తెలుసు. కొంత మంది కార్యకర్తలు పోటీ చేయాలంటే నామినేషన్ వేయడానికి కూడా పైసల్లేని పరిస్థితి. అయినా 500 పంచాయతీల్లో పోటీ చేసి బీజేపీ ఉనికి చాటారు. ఓడినపప్పటికీ వాళ్ల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో అభివృద్ధి నిధులు వెచ్చిస్తానని మాట ఇస్తున్నా.

చివరగా నేను చెప్పేదొక్కటే. గెలిచాక సర్పంచుల ప్రవర్తనలో మార్పు రావొద్దు. ప్రజలను చిరునవ్వుతో పలకరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి క్రుషి చేయాలని కోరుతున్నా.

## దిల్లీ లో రెండు రోజులుంటే నాకు ఇన్ఫెక్షన్స్ వస్తాయి నితీన్ గడ్కారీ

- మొదటి పేజి తరువాయి

దిల్లీ లో తీవ్ర కాలుష్యానికి 40 శాతం రవాణా రంగమే అని ఆయన అన్నారు. శిలాజ ఇంధనాల్ని దిగుమతి చేసుకోవడానికి సంవత్సరానికి 22 లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నాం. ఇది ఎలాంటి జాతీయవాదం?, పైగా ఆర్థిక భారం కూడా. ఈ ఇంధనాల్ తో మన దేశాన్ని కలుషితం చేసుకుంటున్నాము. దీనికి ప్రత్యామ్నాయంగా డీజిల్, గ్యాస్ తో నడిచే వాహనాలకు బదులుగా ఎలక్ట్రిక్, హైడ్రోజన్ శక్తితో నడిచే వాహనాల వైపు మళ్లాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## 'జలద్రోహం'పై సర్కారును ఎండగడతాం

- మొదటి పేజి తరువాయి


రాష్ట్ర జలహక్కులను కాపాడే విషయంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి ఖాయం. మరో వందేళ్ల దాకా రాజకీయంగా కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ ఉండదు. సీఎం రేవంత్‌రెడ్డి ఎలాంటి భాషను వాడినప్పటికీ తెలంగాణ ప్రయోజనాల కోసం భారాస తన పోరాటాన్ని ఆపబోదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి సొంతజిల్లాకే అన్యాయం చేస్తున్నారు. ఈ విషయం స్పష్టం కావడంతో తట్టుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. నీటి హక్కులపై రాజీపడిన విషయాన్ని బయటపెడితే సమాధానం చెప్పలేకపోతున్నారు. సీఎం చేసిన వ్యాఖ్యలు గౌరవప్రదంగా లేవు. వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం సీఎం చేస్తున్నారు.. ఇదెంతో కాలం సాగదు" అని కేటీఆర్ పేర్కొన్నారు.

**వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్..**

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. పంట కొనుగోలు కేంద్రం వద్దే జమ్మన్న అనే రైతు గుండెపోటుతో కుప్పకూలి మరణించడం బాధాకరమని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం జమ్మన్న కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. "గద్వాల జిల్లా మానవపాడు మండలం కలుకుంట్ల మొక్కజొన్న కేంద్రం వద్ద జరిగిన ఈ ఘటనకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదే. నాలుగు రోజులుగా పడిగాపులు పడుతున్నా.. మొక్కజొన్న పంట కొనకుండా ఈ అన్నదాత ప్రాణాన్ని కాంగ్రెస్ సర్కారు బలి తీసుకుంది" అని ఆరోపించారు.

## రహీంఖాన్ పేట సర్పంచ్ సుదగాని కళావతి లింగయ్య గౌడ్ ను శాలువాతో సత్కరింపు

● మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :హైదరాబాద్ తన ఆఫీసులో ఆత్మకూర్ మండలం రహీంఖాన్ పేట సర్పంచ్ ,సుదగాని కళావతిలింగయ్య గౌడ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే

## లింగరాజు పల్లి నూతన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి ని మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు శాలువాతో సత్కరించారు



**సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :లింగరాజు పల్లి గ్రామ నూతన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి గారిని మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి లింగరాజు పల్లి నూతనంగా ఎన్నికైన సర్పంచును మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి గారు ఎర్ర సోమిరెడ్డి గారిని శాలువా తో సత్కరించి సన్మానించడం జరిగింది.

## వలిగొండ తొర్రూరు క్రాస్ రోడ్డు.

● శ్రీ కృష? బెంగళూరు బేకరీ, ప్రారంభోత్సవం.

● హెూల్సేల్ రిటైల్ షాప్.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 24.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోతొర్రూరు క్రాస్ రోడ్ చౌరస్తాలో నూతనంగా శ్రీ కృష? బెంగళూరు బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి నాయకులుసిఎన్ రెడ్డి వలిగొండ సర్పంచ్ వెంకట్ పాపిరెడ్డి, వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్, పాల్గొని ప్రారంభోత్సవం చేసినారు.

ఈ కార్యక్రమంలో.

వలిగొండ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు, శ్రీకృష? బేకరీ యజమాని రమేష్ వలిగొండ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు దంతూరి అరుణ్ కుమార్, బత్తిని నగేష్, బల్గూరి నరేష్ రెడ్డి, సుంకి మహేందర్, పల్లెర్ల లక్ష్మయ్య కాసుల వెంకన్న, అయ్యప్ప ఎల్లంకి మురళి గురు స్వామి, వలిగొండ మైనార్టీ నాయకులు ఫజల్ తదితరులు పాల్గొన్నారు మీడియాతో షాపు ఓనర్ మాట్లాడుతూ సరసమైన ధరలకు అన్ని రకాల స్వీట్లు బర్త్డే కేకులు కూల్ డ్రింక్స్ హెూల్సేల్ రిటైల్ ధరకు లభించునని మండల ప్రజలు గమనించి ఒకసారి షాప్ కు వచ్చి విజిట్ చేయగలరని మీడియా ద్వారా కోరినారు.

## కీ,శే ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునికి శ్రద్ధాంజలి ఘటించిన.

డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 24.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెంకటాపురా%శీ% గ్రామానికి.చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్రీస్తు శేషులు బోడ సుదర్శన్ మరణించడం జరిగినది వారి కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొత్త వెంకటేశం సమ రామిరెడ్డి తుర్కపల్లి మల్లేశం పాల్గొన్నారు.

## ట్రెక్కింగ్ ద్వారా యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణతో పాటు ప్రకృతి పట్ల బాధ్యత పెరుగుతుంది.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 24,** ట్రెక్కింగ్ చేయడం ద్వారా యువతలో శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణతో పాటు ప్రక ృతి పట్ల బాధ్యతాభావం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. జిల్లాలో "ఏరు ఫెస్టివల్" కార్యక్రమంలో భాగంగా బుధవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస నగర్లో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం గుట్టపై ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్తో పాటు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ స్వయంగా పాల్గొని గుట్టపై కొంత దూరం వరకు ట్రెక్కింగ్ చేశారు. ట్రెక్కింగ్ సమయంలో పరిసర ప్రాంతాల్లోని అటవీ సంపద, సహజ ప్రక ృతి అందాలను పరిశీలిస్తూ యువతతో కలిసి ఉత్సాహంగా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అనంతరం గుట్టపై ఉన్న హిల్ వ్యూ పాయింట్ను సందర్శించి అక్కడి నుంచి పాల్వంచ పట్టణాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని సహజ ద ృశ్యాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతపై అధికారులు యువతతో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ పరిసరాల పరిశుభ్రత, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఆలయ బాధ్యులతో వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాల్వంచ ప్రాంతంలో ఇలాంటి ప్రక ృతి సౌందర్యంతో కూడిన పర్యాటక ప్రాంతాలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండటం గర్వకారణమని తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రక ృతికి దగ్గరగా ఉల్లాసంగా గడపడానికి ఇది అత్యంత అనుకూలమైన ప్రదేశమని అన్నారు. యువత, విద్యార్థులు ఇలాంటి ట్రెక్కింగ్ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా శారీరక ద ృఢత్వం పెరగడమే కాకుండా ప్రక ృతి సంరక్షణపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రక ృతి ఆధారిత పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు "ఏరు ఫెస్టివల్" ద్వారా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పర్యాటక అభివ ృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి యం. పరంధామ రెడ్డి, తహసీల్దార్లు దుర్గాప్రసాద్, భగవాన్ రెడ్డి, ఆలయ బాధ్యులు కొత్త వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, టి ఎన్ జి ఓ ప్రతినిధి చైతన్య భార్గవ్, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్, కోచ్లు నాగేంద్ర, కల్యాణ్ (ఆర్చరీ), నబీ (రైఫిల్ షూటింగ్), రమేశ్ (ట్రెక్వాండో), వివిధ క్రీడాకారులు, ట్రైబల్ వెలోర్ డిగ్రీ కళాశాల పాల్వంచ ప్రిన్సిపల్ అనురాధ, పిడి శ్వేత, విద్యార్థులు, ఎన్ సీ సి ,ఎన్ఎస్ఎస్, వాలంటీర్లు, ఆలయ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అప్పుల బాధతో పురుగుల మందు తాగి, రైతు ఆత్మహత్య



**డిసెంబర్ 24 (సి కే న్యూస్) చేగుంట** :అప్పుల బాధతో రైతు పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన, చేగుంట మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన మారబోయిన పర్వతాలు వయస్సు, (40) తండ్రి చిన్న భాగయ్య, వ ృత్తి వ్యవసాయం తేదీ 20.12.2025 నాడు రాత్రి 10:30 గంటల సమయంలో ఇంట్లో ఉన్న ఏదో గుర్తు తెలియని పురుగుమందు తాగగా గాంధీఆసుపత్రికి తరలించారు, చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మరణించాడు ఇట్టి విషయములో మ ృతుని, కుమార్తె శైలజ ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడమైనది,

## యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండలం పల్లెర్ల గ్రామంలో తాజా మాజీ జడ్పీటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా నివాసంలో కుంకుమ అర్చన కోటి సహస్ర దిపారాధన కార్యక్రమం



**సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్** : లలిత సహస్ర నామ పారాయణం, తమ స్వగ ృహంలో ఎంతో ఘనంగా జరుపుకున్నారు అదేవిధంగా యాదాద్రి జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శ్రీ కొడిత్యాల పద్మ గారి పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి పుట్టినరోజు ఎంతో ఘనంగా తమ స్వగ ృహంలో జరుపుకున్నారు బంధువులు శ్రేయోభిలాషులు మిత్రులు వారి గ ృహంలో జరుపుకున్నారు

## మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులుగా ఉపేందర్ రెడ్డి....



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** : ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గారి ఆదేశానుసారం ఆత్మకూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా మండలంలోని సర్వేపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సమావేశమై ఫోరమ్ అధ్యక్షులుగా సర్వపల్లి సర్పంచ్ ఉపేందర్ రెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారి ఆదేశాను సారం పనిచేస్తూ రాబోయే కాలంలో సర్పంచ్ ల సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ద సాని సిద్దులు,సర్పంచ్ లు కట్టేకోలా శుశిలా హన్మంత్ గౌడ్,తండా మంజుల నర్సింహా, బండ శ్రీను, చిన్నం బీరప్ప, దయ్యాల మాధవి శ్రీను, నాగుల సత్యనారాయణ, శరగాండ్ల చాలమయ్య, ఆంబోజు ధనమ్మ శంకరయ్య, సోలిపురం యల్లా రెడ్డి, పన్నాల వనజ సత్తి రెడ్డి, ఇంద్రల అంజయ్య, కోసన లక్ష్మమ్మ కిష్టయ్య,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

## నాదెండ్లకు ఘన సన్మానం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :ఆర్థిక,సామాజిక,రాజకీయ,సాంస్క ృతిక రంగాలపై వివిధ వార్తా పత్రికల్లో అనునిత్యం తనదైన శైలితో వ్యాసాలు రాస్తూ,తన రచనలతో ప్రజల్ని చైతన్యపరుస్తున్న ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ నాదెండ్ల శ్రీనివాస్ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టిడబ్ల్యుజెఎఫ్) ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు ఖమ్మంలో ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో టిడబ్ల్యుజెఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఖదీర్,కె.శ్రీనివాసరెడ్డి,జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు దువ్వ సాగర్,జక్కంపూడి క ృష?,పారుపల్లి క ృషా?రావు,నలుబోల మధుశ్రీ,మణి,గరిడేపల్లి వెంకటేశ్వర్లు,మానుకొండ రవికిరణ్,భూక్య గణేష్,నూకల మూర్తి తదితరులు పాల్గొన్నారు

## యూరియా కేంద్రాన్ని ప్రారంభించిన రేపల్లెవాడ గ్రామ సర్పంచ్ మడిపల్లి అంబిక...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ సొసైటీ ద్వారా.... రైతులకు అందుబాటులో... రేపల్లెవాడ గ్రామంలో... యూరియా కొనుగోలు కేంద్రాన్ని... ప్రారంభించిన గ్రామ సర్పంచ్ మడిపల్లి అంబిక... ఈ కార్యక్రమంలో నాగులవంచ సొసైటీ సీఈవో శ్రీనివాసరావు... నాగులవంచ సొసైటీ మాజీ చైర్మన్ నల్లమోతు శేషగిరి... మరియు రేపల్లెవాడ ఉప సర్పంచ్.. వార్డు మెంబర్లు.. కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు.. పాల్గొని రైతులుయూరియా కేంద్రాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరినారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## స్కావెంజర్ల కోసం దరఖాస్తులకు ఆహ్వానం



**డిసెంబర్ 24 ( సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్కావెంజర్స్ గా పనిచేయుటకు ఆసక్తి గల వారిని ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించనైనది. ఈ స్కావెంజర్స్ నియమాకానికి ఏడవ తరగతి చదివిన మహిళలు ఎవరైనా సరే ఈ నెల 29 తేదీలోపు దరఖాస్తు చేసుకోగలరని స్కూల్ యజమాన్యం స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి తెలిపారు.

# ఆన్లైన్ సేవ బాధితులకు జర ఊరట..

- "ప్రజల్లోకి నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం.."
- "రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు"
- " ఆధార్ నిర్వాహకులు చిట్యాల రోజా, చక్రి కీలక పాత్ర"

"మండల సికె న్యూస్ ప్రతినిధి ముల్తాని."

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ప్రజలకు ఎంతో అవసరమైన నూతన ఆధార్ సేవా కేంద్రం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు...ఈ కార్యక్రమానికి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు...

ఆధార్ ప్రతి పౌరుడికి కీలకం ...ఎమ్మెల్యే

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ...

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ సేవలు పొందాలంటే ఆధార్ తప్పనిసరి. ఇకపై వెంకటాపురం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే ఆధార్ నమోదు, అప్డేట్ సేవలు పొందవచ్చు"

అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజల ఇబ్బందులకు పరిష్కారం ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్

ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు ఒక్క ఆధార్ కేంద్రంపైనే మండల ప్రజలు ఆధారపడాల్సి వచ్చేదని, దీంతో బయోమెట్రిక్, అడ్రస్, మొబైల్ నెంబర్ అప్డేట్‌లకు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేదని చెప్పారు.

ప్రజల సమస్యలను గుర్తించి నూతన ఆధార్ సేవా కేంద్రం మంజూరు చేయడంలో కృషి చేసిన ములుగు జిల్లా కలెక్టర్ గారికి, ఈఎస్డీ (మీసేవ) కమిషనర్ గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

యు.ఐ.డి.ఏ.ఐ మార్గదర్శకాలు తప్పనిసరి

ఆధార్ సేవా కేంద్రంలో యు.ఐ.డి.ఏ.ఐ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, రేట్ చార్ట్ ప్రకారం మాత్రమే రుసుములు వసూలు చేయాలని దేవేందర్ స్పష్టం చేశారు. అధిక రుసుములు వసూలు చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

శాశ్వత ఆధార్ నిర్వాహకుల సేవలు ప్రశంసనీయం

ఈ నూతన ఆధార్ సేవా కేంద్రంలో శాశ్వత ఆధార్ నిర్వహకులు చిట్యాల రోజా, చక్రి ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఆధార్ నమోదు, సవరణ ప్రక్రియలు ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్వహిస్తామని వారు హామీ ఇచ్చారు. వారి సేవా నిబద్ధతతో మండల ప్రజలకు ఆధార్ సంబంధిత సమస్యలు త్వరగా పరిష్కారం కానున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు

ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ విజయ్,






వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో హర్షం

నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభంతో వెంకటాపురం మండల ప్రజలకు ఆధార్ సేవలు మరింత సులభంగా, వేగవంతంగా అందనున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

## తిర్లాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఇంద్ర డైరీ ఫామ్ అవగాహన సదస్సు





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ప్రధానంగా దళిత బంధు పథకంలో, కూడా డైరీ ఫామ్ , మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారు.ఇందిరా మహిళా డైరీ పథకం తెలంగాణ ప్రభుత్వం 2023 చివర్లో/2024 ప్రారంభంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేత ృత్వంలో ప్రారంభించిన ఒక ప్రధాన చొరవ.మధిర నియోజకవర్గంలో అమలు పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించి, రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలనే ప్రణాళికతో ప్రారంభించబడింది గ్రామీణ ప్రాంతాల్లోని 3 లక్షలు సహాయంతో మహిళలకు సబ్సిడీలతో పాడి పశువులను (ఆవులు/గేదెలు) అందించడం, సూక్ష్మ డైరీ యూనిట్లను స ృష్టించడం, పశుగ్రాసం సరఫరాకు మద్దతు ఇవ్వడం మరియు స్థానిక పాల ఉత్పత్తి మరియు ప్రాసెసింగ్‌ను అభివ ృద్ధి చేయడం, జీవనోపాధిని మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెంచడం ద్వారా సాధికారత కల్పించడానికి ఉద్దేశించబడింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు చింతకానిమండలండైరీఫామ్%ూాౌవీ%సెక్రెటరీనాగపుల్లారావు, %జజ% లు వెంకటేశ్వర్లు ఝాన్సీ, గ్రామ దీపిక సావిత్రి గోగుల నరసింహారావు, గోదా ప్రసాద్ గోదా వెంకన్న, గ్రామీణ మహిళ సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండల కార్యాలయంలో నీటి వనరులపై అవగాహన సదస్సు



డిసెంబర్ 24 (సి కే న్యూస్) చేగుంట:చేగుంట మండల్ తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం రోజున ఏడవ చిన్న నీటి వనరుల గణన మరియు రెండవ జలాశయాల గణన పై మండల ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తాసిల్దార్ కే శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ వ్యవసాయానికి నీటి నిర్వహణ కీలకమైన అంశం పరిమిత నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న నీటి వనరులను సరైన రీతిలో వినియోగించుకోవడం కోసం చిన్న నీటి వనరుల రంగంలో సమగ్రమైన మరియు విశ్వసనీయమైన డాటా బేస్ ను రూపొందించడమే ఈ సర్వే యొక్క ప్రధాన లక్ష్యం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారెడ్డి, మాట్లాడుతూ జలాశయాలు మరియు భూగర్భ జల వనరులకు సంబంధించిన ఖచ్చితమైన వివరాలను మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయాలని సూచించారు, అలాగే ఏపీఓ శ్వేత, మాట్లాడుతూ ఈ సర్వేను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సూచించారు. ఏన్యుమరేటర్లకు మండల ప్రణాళిక గణాంక అధికారి ఆర్ భూమేష్ శిక్షణ ఇవ్వడం జరిగింది.

## ఘనంగా కొడిత్యాల పద్మ పుట్టినరోజు వేడుకలు

సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో యాదాద్రి జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కొడిత్యాల పద్మ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి పుట్టినరోజు ఎంతో ఘనంగా తమ స్వగృహంలో జరుపుకున్నారు మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా సర్పంచ్ తండా మంజుల నరసింహ గౌడ్ మాజీ ఎంపిటిసి సోలిపురం మల్లారెడ్డి బంధువులు శ్రేయోభిలాషులు మిత్రులు



వారి గృహంలో జరుపుకున్నారు.

## చింతకాని మండల పంచాయతి ఎన్నికల పలితాలపై సమిక్ష జరిపిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.గ్రామాల వారిగా పోలైన ఓట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు పలు గ్రామాలల్లో పార్టి అభ్యర్థుల ఓటమికి గల కారణాలు మరియు పార్టి ఆదేశాలకు వ్యతిరేకంగా పని చేసిన వ్యక్తుల వివరాలు తో పాటు గ్రామాలల్లో పార్టి బలోపేతానికి తీసుకోవల్సిన చర్యలపై తక్షణం నివేదిక అందచేయాలని చింతకాని మండల కాంగ్రెస్ పార్టి అద్యక్షుడు అంబటి వెంకటేశ్వరావు ని అదేశించారు త్వరలొ మండల పార్టి లో మార్పులు చేర్పులు ఉంటాయి అని సంకేతాలు ఇచ్చిన డిప్యూటి సీఎం.

## క్రీస్తు ప్రేమ, త్యాగం, దయ, కరుణ, ఆదర్శం....

- శ్రీ గ్లోబల్ హై స్కూల్ నాగులవంచలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు .




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ఉన్నటువంటి శ్రీ గ్లోబల్ హై స్కూల్ నాగులవంచలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏసుక్రీస్తు పుట్టుక, ఆయన చూపించిన ప్రేమ, త్యాగం, దయ, కరుణ, వాత్సల్యం అందరూ కలిగి ఉండాలని ఆ విధంగానే జీవించాలని స్మరించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ అయిన దివాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వాహిని, తిరుపతిరెడ్డి మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్ ను పరామర్శించిన, గొంగిడి సునీత మహేందర్రెడ్డి,కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి

సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్: ఇటీవల ప్రమాదంలో శాస్త్ర చికిత్స తీసుకుంటున్న నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్ ను శ్రీమతి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, అలాగే మరియు

కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి భయపడవద్దు నేనున్నాను అంటూ ధైర్యం చెప్పినారు మాజీ సర్పంచ్ నాయి నర్సింహారెడ్డి , నాయిని రామ్ రెడ్డి, విద్యార్థి యువజన విభాగం నాయకులు దండు నవీన్ ,మరియు నోముల మల్లేష్ గౌడ్ గారు, పరామర్శించడం జరిగింది..



## హై స్కూల్ విద్యార్థులకు తార రోడ్డు నిర్మాణ ప్రక్రియ ను అవగాహన కల్పించిన ప్రధానోపాధ్యాయులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :1840 లో జాన్ లౌడెన్ మెక్డమ్ కంకర రాళ్లతో రోడ్డు నిర్మించే పద్ధతిని కనుగొనడం రోడ్డు నిర్మాణంలో ఒక మైలురాయి . ఇది ప్రస్తుత తారు రోడ్ల నిర్మాణానికి నాంది పలికినది చిన్నమండవ గ్రామ సమీపంలో ఏర్పాటు చేస్తున్న తారు రోడ్డు నిర్మాణం ప్రక్రియను హై స్కూల్ కు చెందిన 6వ తరగతి మరియు7 వ తరగతి విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ తారు రోడ్డు నిర్మాణంలో ప్రధానంగా బిటుమినస్ (తారు) మరియు 5%ఎఎ% సైజులు కంకర కలిపి వేడి చేసి తారుకాంక్రీట్ తో రోడ్లను వేయడం జరుగుతుందని,ఇది రోడ్ల ఉపరితలానికి దృఢత్వం, నీటినిరోధకతను ఇస్తుందని విద్యార్థులకు వివరించడం జరిగింది.

## నర్సాయిగూడెం చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.



పాల్గొన్నారు గ్రామ పెద్దలు చర్చి ఫాదర్.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 24. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నర్సాయిగూడెం గ్రామంలో ఉన్న పురాతన పుణ్యక్షేత్రం చర్చిలో ఘనంగా గ్రామానికి చెందిన ఫాదర్స్ చూసి బ్రో చక్రవర్తి చర్చి ఫాదర్ జోజప్ప సల్మాన్ ఇన్నెంట్ ప్రసాద్ చిన్నయ్య బాలరాజు బాలస్వామి బాలేశ్వర్ ఇన్నయ్య జాన్సు గ్రామ సర్పంచ్ పాల్గొని క్రిస్మస్ సెలబ్రేషన్ గ్రాండ్ గా నిర్వహించి దైవ ప్రార్థన ఏసుక్రీస్తు ప్రభువును స్మరించుకుంటూ ప్రార్థనలు నిర్వహించినారు.

## క్రిస్మస్ కు సుందరంగా ముస్తాబైన పొలంపల్లి చర్చ్

డిసెంబర్ 24 (సీ కే న్యూస్) చేగుంట: చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలో సుందరంగా ముస్తాబైన సర్చ్ పరిధిలోని ఆయా గ్రామాల్లోని చర్చిలలో, క్రిస్మస్ వేడుకలకు, అలంకారాలతో సుందరంగా ముస్తాబయ్యాయి. రంగురంగుల విద్యుత్ దీపాలు, క్రిస్మస్ చెట్టు, శాంటా క్లౌజులతో చర్చిలు దగదగా మెరిసిపోతున్నాయి. గురువారం ఉదయమే ప్రార్థనలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం అని పొలంపల్లి పాస్టర్ రాజశేఖర్ తెలిపారు,దీంతో




ప్రార్థన మందిరాలు నూతన శోభను సంతరించుకున్న ఉదయం 5 గంటలకు క్రిస్మస్ వేడుకలు ప్రారంభం కానున్నాయని వారు తెలిపారు,

## చేగుంటకు డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి చేస్త, జిల్లా మంత్రి వివేక్ వెంకటస్వామి

డిసెంబర్ 24 (సి కే న్యూస్) చేగుంట :చేగుంట / ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులతో మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కార్మిక, ఉపాధి శిక్షణ కర్మాకారాలు, గనుల, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,




చిట్ చాట్ నిర్వహించారు. చేగుంట మండలంలో రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయన్నీ సందర్శించి ప్రజా ప్రతినిధులతో వివిధ సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు..

నూతన గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు,డిగ్రీ కళాశాల నిర్మాణానికి, గ్రామాల్లో మౌలిక వసతులు, సిసి రోడ్లు, వివిధ అభివృద్ధి పనులపై సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

నూతనంగా ఎన్నికైన సర్పంచులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో జయచంద్ర రెడ్డి, తాసిల్దార్ శివప్రసాద్, శ్రీకాంత్, ఎంపీడీఓ చిన్న రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేపు వెంగల్ రావు, చేగుంట పట్టణ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జై భరత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు వివిధ గ్రామాల సర్పంచ్, లు, ఉపసర్పంచ్ లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట యోధులు కేవల్ కిషన్

**తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దమ్మి గారి కనకయ్య**

**డిసెంబర్ 24 (సి కే న్యూస్) చేగుంట:**కేవల్ కిషన్ జాతరను విజయవంతం చేయండి, చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో ఈనెల 26 న జరగనున్న కామ్రేడ్ కేబుల్ కిషన్ ముదిరాజ్ ముద్దు బిడ్డ జాతరను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దమ్మి గారి కనకయ్య చేగుంటలో వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తూ అన్నారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ భూసాముల, గుండెలలో దడ పుట్టించి, రైతుల హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ అని కొనియాడారు, ఆయన సేవలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా కేవలం కిషన్ జాతర నిర్వహణకు 5 లక్షల కేటాయించడం అభినందనీయమని, ఆయన పుట్టింది మందాపురం, పెరిగింది మెదక్ జిల్లా, చనిపోయింది పొలంపల్లిలో, వారి సేవలు కొని ఆడుకుంటూ మరుపురాని జ్ఞాపకాలని అని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా





ప్రధాన కార్యదర్శి బండ గోపాలకృష్ణ, చేగుంట మండల అధ్యక్షులు కాశ బోయిన పెద్ద భాస్కర్, యూత్ అధ్యక్షులు పుల్లబోయిన రవి, సోమ సత్యనారాయణ, చేగుంట పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, సోమ వెంకట్, సోమ భూములు, కాశ బోయిన మహేష్, తలారి సాదుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),డిసెంబర్ 24,**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టేకులపల్లి మండల కేంద్రంలో బుధవారం మరనాత టెంపుల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ లంకపల్లి వీరభద్రం ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ప్రెసిడెంట్ పాస్టర్ గూగులోతు రాజు రామ్ చందర్. సెక్రటరీ పాస్టర్ టీ బోయాస్. వైస్ ప్రెసిడెంట్ ఉండం నరేష్. జాయింట్ సెక్రెటరీ ఎం మార్కు. సభ్యులు బి అబ్రహం. సలహాదారులు ఎం దావీదు. సిస్టర్స్ తారాబాయి. స్వతంత్ర. మరియమ్మ. సోనెమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రెండు కొత్త విమానయాన సంస్థలకు కేంద్రం అనుమతి





- ఇండిగో సంక్షోభం నేపథ్యంలో నిర్ణయం!
- అల్ హింద్, ఫ్లై ఎక్స్‌ప్రెస్ విమాన సంస్థలకు ఎన్ఓసి జారీ
- పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూ దిల్లీ, (సి కే న్యూస్)** దేశంలో మరో రెండు విమానయాన సంస్థలకు పౌరవిమానయాన శాఖ అనుమతి ఇచ్చింది. అల్ హింద్, ఫ్లై ఎక్స్‌ప్రెస్ విమాన సంస్థలకు ఎన్ఓసి జారీ చేసింది. ఇప్పటికే అనుమతి పొందిన ఉత్తర్‌ప్రదేశ్ కు చెందిన విమాన సంస్థ శంఖ్ ఎయిర్ త్వరలో సర్వీసులు ప్రారంభించే అవకాశం ఉంది. అల్ హింద్ ఎయిర్ సంస్థను కేరళకు చెందిన అల్‌హింద్ గ్రూప్ ప్రమోట్ చేస్తోంది. ఇండిగో వివాదం నేపథ్యంలో ప్రభుత్వం దేశంలో మరిన్ని విమానయాన సంస్థలను ప్రోత్సహించాలని నిర్ణయించింది. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నందున మరిన్ని విమానయాన సంస్థలు ఉండాలని భావిస్తోంది. భారత గగనతలం లోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్న కొత్త ఎయిర్‌లైన్‌ల బృందాలు శంఖ్ ఎయిర్, అల్ హింద్, ఫ్లై ఎక్స్‌ప్రెస్‌తో గడచిన వారం రోజులుగా సమావేశం కావడం సంతోషంగా ఉంది. శంఖ్ ఎయిర్ ఇప్పటికే మంత్రిత్వ శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందగా తాజాగా అల్ హింద్ ఎయిర్, ఫ్లై ఎక్స్‌ప్రెస్ ఈ వారం ఎన్ఓసి లను పొందాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వ విధానాల వల్ల భారతీయ విమానయాన రంగం ప్రపంచం లోనే వేగంగా ఎదుగుతున్న మార్కెట్లలో ఒకటిగా మారుతుంది. ఉడాన్ పథకం వంటి కార్యక్రమాల ఫలితంగా స్టార్ ఎయిర్, ఇండియా వన్ ఎయిర్?, ఫ్లై 91 వంటి చిన్న విమానయాన సంస్థలు దేశంలో ప్రాంతీయ కనెక్టివిటీని పెంచడంలో కీలక భూమిక పోషిస్తున్నాయి. ఈ రంగంలో ఇంకా విస్తృత వృద్ధికి అవకాశాలను స్పష్టం చేస్తున్నాయి. మరిన్ని ఎయిర్‌లైన్ లను ప్రోత్సహించడమే మా లక్ష్యం. 2026 తొలి త్రైమాసికం నాటికి శంఖ్ ఎయిర్ కార్యకలాపాలు. కాగా, కేంద్రం నుంచి అనుమతులు పొందిన శంఖ్ ఎయిర్ 2026 తొలి త్రైమాసికం నాటికి కార్యకలాపాలు ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తోంది. తమ విమానాలు ప్రస్తుతం సాంకేతిక తనిఖీలు జరుగుతున్నాయని, త్వరలోనే డెలివరీ అవుతాయని ఆ సంస్థ ప్రకటనలో తెలిపింది. వచ్చే మూడేళ్లలో విమానాల సంఖ్యను 20-25 కు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. మరో వైపు అనేక ఎయిర్?లైన్లు ఎన్?ఓసీ లను పొందినా కార్యకలాపాల దశకు చేరుకోలేదని నిపుణులు చెబుతున్నారు. అధిక ఇంధన ధరలు, మార్కెట్?లో పోటీ నేపథ్యంలో చాలా మంది వెనుకంజ వేసినట్లు గుర్తు చేస్తున్నారు. ఇండిగో సంక్షోభంతో కొత్త కంపెనీలకు అనుమతులు.

డిసెంబరు 2 నుంచి దేశ వ్యాప్తంగా వందలాది ఇండిగో విమానాలు రద్దయ్యాయి. అనేక రోజుల పాటు ఈ సంక్షోభం కొనసాగింది. ఈ క్రమంలో ప్రయాణికులు ఎయిర్ పోర్టుల్లో తీవ్ర ఇబ్బంది పడ్డారు. అలాగే చాలా మంది ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఇదే అంశం పార్లమెంట్? ను సైతం కుదిపేసింది. దీంతో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు వివరణ ఇచ్చారు. అయితే, భారత్‌లో గత కొన్నేళ్లలో విమానాశ్రయాలతో పాటు విమాన సర్వీసుల సంఖ్య కూడా భారీగా పెరిగింది. కానీ విమానయాన సంస్థల సంఖ్య అంతగా పెరగలేదు. ప్రస్తుతం దేశంలో 9 షెడ్యూల్డ్ క్యారియర్స్ ఉన్నాయి. ఇండిగో, ఎయిరిండియా గ్రూప్ కలిసి దేశంలో 90 శాతం మార్కెట్ షేర్‌ను కలిగి ఉన్నాయి. అంటే 2 పెద్ద కంపెనీలే ఈ రంగాన్ని ఏలుతున్నాయి. ఈ క్రమం లోనే దేశంలో మరిన్ని విమానయాన సంస్థలను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# వైసీపీ అవినీతి ఒక్కొక్కటిగా బయటకు వస్తుంది మంత్రి జనార్దన్ రెడ్డి

**అమరావతి, (సి కే న్యూస్)** జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)లో అనేక అవినీతి కార్యక్రమాలు జరిగాయని. ఇప్పుడు అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. బుధవారం అమరావతిలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ స్వామి వారి లడ్డు ప్రసాదం తయారీలో వినియోగించిన కల్తీ నెయ్యి వ్యవహారంలో సైతం సంచలన విషయాలు బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే భక్తులనే కాకుండా, దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులను కూడా అనేక ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. అంతే కాదు తిరుమల వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పించే విషయంలో కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందంటూ మండి పడ్డారు. టీటీడీ చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి ఉన్న సమయంలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. నేడు ఆయన బయటకు వచ్చి ఎటువంటి అక్రమాలు జరగలేదని చెప్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వ పాలనలో అన్నప్రసాదంలో కానీ, వసతి విషయంలో కానీ అక్రమాలన్నీటిని బయటకు తీస్తున్నామని మంత్రి జనార్దన్ రెడ్డి వివరించారు. డిసెంబర్ 30 వ తేదీన వైకుంఠ ఏకాదశి అని, ఆ రోజు 90 శాతానికి పైగా సామన్య భక్తులకు



సౌకర్యాలు కల్పించాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అలాగే, లడ్డు ప్రసాదం తయారీకి వినియోగిస్తున్న నెయ్యిని కూడా అన్ని పరీక్షలు నిర్వహించి తరువాతే లడ్డు తయారీకి ఉపయోగిస్తున్నామని వివరించారు. ఇవన్నీ చూసి ఓర్వలేక తన పత్రికల ద్వారా తిరుమల పై అసత్య ప్రచారాలు చేయిస్తున్నారంటూ వైసీపీ నాయకుల పై మండి పడ్డారు. దేవుడి మీద నమ్మకం లేని భూమన కరుణాకర్ రెడ్డికి టీటీడీ పదవిని కట్టబెట్టడమే గత ప్రభుత్వ తప్పు అని ప్రజలందరూ అనుకుంటున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని, ఇది చూసి వైసీపీ నాయకులు ఓర్వలేక పోతున్నారన్నారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి కోట్లాది రూపాయల పెట్టుబడులుగా వచ్చాయన్నారు. దీంతో దేశం మొత్తం ఆంధ్రరాష్ట్ర పురోగతి చూస్తుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎయిర్ ప్యూరి ఫైయర్స్? పై జిఎస్టి తగ్గించవచ్చు కదా కేంద్రం పై హైకోర్టు ఆగ్రహం

- దిల్లీ వాయు కాలుష్యం పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం.
- ఎయిర్ ప్యూరిఫైయర్లపై 18% జీఎస్టీ ఎందుకు? .
- ప్రజల ప్రాణాల కంటే పన్నులే ముఖ్యమా? అని ప్రశ్నించిన హైకోర్టు.
- దీని పై వివరణ ఇవ్వాలని ఆదేశం.




**న్యూ దిల్లీ, (సి కే న్యూస్)** దేశ రాజధాని దిల్లీ లోని నెలకొన్న అత్యవసర వాయుకాలుష్య పరిస్థితుల పై దిల్లీ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మనం రోజుకు సగటున 21 వేల సార్లు శ్వాస తీసుకుంటాం. ఈ విషపూరిత వాయువులు పీల్చడం వల్ల కలిగే నష్టాన్ని ఒకసారి అంచనా వేయండి. దేశరాజధాని నగరంలో గాలి నాణ్యత ఇంత దారుణంగా పడిపోయిన తరుణంలో కూడా ఎయిర్? ప్యూరి ఫైయర్ల పై ఇంకా 18 శాతం జీఎస్టీని ఎందుకు వసూలు చేస్తున్నారు అని ధర్మాసనం ప్రశ్నించింది. ప్రస్తుతమున్న తీవ్ర వాయుకాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎయిర్? ప్యూరి ఫైయర్లను వైద్య పరికరాలు గా గుర్తించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం పై చీఫ్? జస్టిస్? దేవేంద్ర కుమార్? ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్? రావు గెడెలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

ప్రజలు మరణించిన తరువాత స్పందిస్తారా?

అయితే ఈ అంశం పై స్పందించేందుకు కేంద్ర ప్రభుత్వం మరింత సమయం కోరగా, దిల్లీ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సమయం అంటే ఎప్పుడు?, వేల సంఖ్యల ప్రజలు చనిపోయిన తర్వాత స్పందిస్తారా?, నగరం లోని ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలిని అందించాల్సిన బాధ్యత మీపై ఉంది. కానీ మీరు అందులో పూర్తిగా విఫలమయ్యారు. కనీసం ఎయిర్ ప్యూరి ఫైయర్ల నైనా అందుబాటు లోకి తీసుకురావడం కనీస బాధ్యత కాదా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అవసరమైతే జాతీయ భద్రతా చట్టం (ఎన్?ఎస్?ఏ) కింద తాత్కాలిక పన్ను మినహాయింపు ఎందుకు ఇవ్వకూడదు? అని ధర్మాసనం పేర్కొంది. దీని పై కేంద్రం తన ప్రతిపాదనలను ఈ రోజే కోర్టుకు వివరాలించాలని ఆదేశించింది. పిటిషనర్ వాదన : అడ్వకేట్ కపిల్ మదన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. దిల్లీ వాయుకాలుష్యంతో మగ్గిపోతున్న ఈ తరుణంలో ఎయిర్? ప్యూరి ఫైయర్లు ఇక పై విలాస వస్తువులు కాదు, కేవలం ప్రాణాలు కాపాడే అత్యవసర పరికరాలు అని అందులో పేర్కొన్నారు. అయితే వీటి పై జీఎస్టీ 18 శాతం ఉండడం వల్ల అవి సామాన్యులకు భారంగా మారాయని అన్నారు. 2020 లో కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, శ్వాసకోశ సంబంధిత సమస్యలను నివారించే ఈ పరికరాలను వైద్య పరికరాలుగా గుర్తించి, వాటి పై జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని కోరారు.

ప్రస్తుతం గ్రాఫ్ 4వ దశలో దిల్లీ: సెంట్రల్? పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం, ప్రస్తుతం దిల్లీ కాలుష్యం జీఆర్?ఏపీ నాలుగో దశలో ఉంది. అయితే బుధవారం కాస్త గాలి నాణ్యత మెరుగు పడింది. సింపుల్?గా చెప్పాలంటే, సీపీసీబీ డేటా ప్రకారం, గాలి నాణ్యత సూచిక (ఏక్యూఐ) మంగళవారం 415 గా ఉండగా, బుధవారం ఉదయం అది 336 గా నమోదైంది. కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం ఏక్యూఐ 101 నుంచి 200 మధ్య ఉంటే గాలి నాణ్యత మోస్తరుగా ఉందని పరిగణిస్తారు. ఏక్యూఐ 201 నుంచి 300 మధ్య ఉంటే గాలి నాణ్యత 'పేలవంగా' ఉందని అర్థం. ఏక్యూఐ 301 నుంచి 400 మధ్య ఉంటే గాలి నాణ్యత చాలా పేలవంగా ఉందని అర్థం. ఒకవేళ ఏక్యూఐ 400 దాటితే, గాలి నాణ్యత తీవ్రంగా తగ్గిపోయింది అని భావిస్తారు. ఏక్యూఐ 450 దాటితే గాలి నాణ్యత అతితీవ్రంగా దెబ్బతిందనే నిర్ధరణకు వస్తారు. 500 లేదా అంతకంటే ఎక్కువ ఏక్యూఐ నమోదైతే చాలా ప్రమాదకర స్థాయికి గాలి నాణ్యత పడిపోయిందని పరిగణిస్తారు. వాస్తవానికి దిల్లీ కాలుష్యాన్ని నివారించేందుకు గ్రేడెడ్ రెస్పాన్స్? యాక్షన్ ప్లాన్? (జీఆర్?ఏపీ)కు చెందిన స్టేజ్?-4 కాలుష్య నియంత్రణ మార్గదర్శకాలను కొద్ది రోజుల క్రితం అమల్లోకి తెచ్చారు. ఇందులో భాగంగా నిర్మాణ పనులు, భవనాల కూల్చివేత పనులను తాత్కాలికంగా ఆపేశారు. స్టోన్ క్రషర్లు, మైనింగ్ యూనిట్లు, వాటి అనుబంధ రంగాల కార్యకలాపాలను కూడా మూసివేయాలని ఆదేశించారు. అంతేకాదు దిల్లీ లోని ప్రధాన రోడ్ల పై కార్లు, ట్రాలీలు, నాలుగు చక్రాల వాణిజ్య వాహనాల రాకపోకల పై ఉన్న ఆంక్షలను మరింత కఠినతరం చేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్.ఓ.సీల అందజేత.



**గొల్లపూడి, (సి కే న్యూస్)** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఎల్.ఓ.సీల రూపంలో బుధవారం అందజేశారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి లోని శాసనసభ్యుని కార్యాలయంలో అనారోగ్య బాధితులకు లెటర్ ఆఫ్ క్రెడిట్ లను అందజేశారు. మైలవరం పట్టణానికి చెందిన నల్లబోతుల శేషుకు రూ.1.21 లక్షలు, కొండపల్లికి చెందిన గర్నేపూడి దుర్గారావుకు రూ.70 వేల విలువైన ఎల్.ఓ.సిలు తాజాగా మంజూరయ్యాయి. వారు తక్షణమే తగు వైద్య సేవలు, శస్త్రచికిత్సలు పొంది ఆరోగ్యంగా వుండాలని ఆకాంక్షించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వారియర్స్ ఆర్తనాదాలు

**విశాఖపట్టణం డిసెంబర్ 24, :** వైసీపీ కార్యకర్తలు సాయం కోసం అల్లాడిపోతున్నారు. వైసీపీ కోసం విదేశాల్లోఉన్నా కెరీర్ ను నిర్లక్ష్యం చేసి మరీ పార్టీ కోసం పని చేస్తూ బ్రెయిన్ స్ట్రోక్ కు గురైతే కనీసం పార్టీ నుంచి పట్టించుకునేవారు లేకపోవడం వారిని ఆందోళనకు గురి చేస్తోంది. ఇటీవలి కాలంలో ఇలాంటి వారు పెరిగిపోతున్నారు. కానీ పార్టీ నుంచి మాత్రం సాయం అందకపోవడంతో వారిని ఆందోళనకు గురి చేస్తోంది. చదువు కోసమో.. ఉద్యోగం కోసమో అమెరికాకు వెళ్లిన కృష్ణారెడ్డి అనే వైసీపీ కార్యకర్త.. అక్కడి నుంచి సోషల్ మీడియా వారియర్ గా పని చేస్తూంటారు. కూటమి నేతలను ట్రోల్ చేయడం, అసభ్యంగా పోస్టులుపెట్టడం వంటివి వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు కామన్ కాబట్టి విదేశాల్లో ఉన్నా అవన్నీ చేస్తూంటాడు. అయితే హఠాత్తుగా అతను బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యాడు. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం విషమంగా ఉండటంతో ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. డల్లాస్‌లో జరిగిన వైఎస్ జగన్ జన్మదిన వేడుకల సందర్భంగా వైసీపీ ఎమ్మెల్సీ పీవీవీ సూర్యనారాయణ రాజు కృష్ణారెడ్డికి వైద్య సాయం కోసం వెయ్యి డాలర్లు ఇచ్చారు. ఆయన వ్యక్తిగతంగా సాయం చేశారు. కృష్ణారెడ్డి వైద్య ఖర్చుల భారం భారీగా ఉండటంతో, ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు '+శీఖీబఅఎవీవ' ద్వారా విరాళాలు సేకరిస్తున్నారు. రెండున్నర లక్షల డాలర్లు సాయంకావాలని కోరుతున్నారు. కొంత మంది స్పందిస్తున్నారు. కానీ పార్టీ పరమైన సాయం ఇంకా ప్రకటన రాలేదు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ పార్టీ కోసం పనిచేసిన కృష్ణారెడ్డికి సహాయం చేయాలని ఆయన కుటుంబసభ్యులు ఎన్ఆర్ఐ వైసీపీ శ్రేణులు, అభిమానులను కోరుతున్నారు. అమెరికాలోనే కాదు.. ఏపీలోనూ వైసీపీ కార్యకర్తలు ఇలాంటి కష్టాల్లో పడితే పట్టించుకునేవారు లేకుండా పోయింది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు శ్యామ్ కలకడ అనే సోషల్ మీడియా వారియర్ ను అలాగే వదిలేయడంతో ఆయన చనిపోయారు. ఇప్పుడు విపక్షంలో ఉన్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. చివరికి ఎవరికి వారు లోకేష్ సాయం కోరుతూ ట్వీట్లు పెట్టి కొంత మంది సాయం పొంది ప్రాణాలు కాపాడుకున్నారు. కానీ వైసీపీ నుంచి మాత్రం ఎలాంటి మద్దతూ లభించడం లేదు. ఇది వారి క్యాడర్ ను బాధిస్తోంది.

## పవన్ జాతీయ స్థాయిలో ముద్ర...

**కాకినాడ డిసెంబర్ 24, :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జాతీయస్థాయిలో సైతం తన ముద్రను చాటుకుంటున్నారు. జాతీయస్థాయి రాజకీయాలను శాసిస్తున్న ఆయన ఇప్పుడు ఏపీలో నిర్వర్తిస్తున్న శాఖలను సైతం ముందంజలో తీసుకెళ్తున్నారు. ఏపీలో ఆయన నిర్వహిస్తున్న పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జాతీయస్థాయిలో నంబర్ వన్ గా నిలిచింది. గతంలో జాతీయస్థాయిలో 23వ స్థానంలో ఉన్న ఏపీ 22 స్థానాలను మెరుగుపరుచుకొని ఒకటో స్థానంలో నిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. నేషనల్ మీడియాలో సైతం ఇప్పుడు పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. రాజకీయంగాను తనదైన మార్క్ చూపిస్తున్నారు పవన్ కళ్యాణ్. ఏపీలో కూటమి కట్టడంలో ఆయనదే కీలక పాత్ర. అప్పటివరకు బిజెపితో పాటు టిడిపి మధ్య గ్యాప్ ఉండేది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారం నుంచి దూరం చేయాలంటే మూడు పార్టీల కలయికను ముందే గుర్తు చేశారు పవన్ కళ్యాణ్. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేస్తే సంఘీభావం తెలిపి నేరుగా టిడిపితో పొత్తు ఉంటుందని సంచలన ప్రకటన చేశారు. బిజెపిని కూటమిలోకి తేవడంలోనూ.. తెలుగుదేశం పార్టీని ఎన్డీఏలో చేర్చడంలోనూ చురుకైన పాత్ర పోషించారు. ఏపీలో మూడు పార్టీల కలయిక సూపర్ హిట్ గా నిలవగా.. జాతీయస్థాయిలో నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి రావడానికి కూడా ఒక విధంగా ఏపీ కారణం. ఇదంతా పవన్ కళ్యాణ్ కృషి ఫలితం. ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎం హోదా దక్కింది. అటు పవన్ కళ్యాణ్ సైతం తనకు గ్రామీణ నేపథ్యం ఉన్న శాఖలు కావాలని కోరారు. అందుకే పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి తో పాటు అటవీ శాఖను ఇచ్చారు చంద్రబాబు. దాదాపు 5 శాఖలు పవన్ కళ్యాణ్ వద్ద ఉన్నాయి. ఆ శాఖల విషయంలో పవన్ కళ్యాణ్ కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. దీంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన నిధులు గ్రామీణ శాఖలకు కేటాయిస్తూ.. అభివృద్ధికి బాటలు వేశారు పవన్ కళ్యాణ్. పల్లె పండుగ పేరుతో రికార్డు స్థాయిలో గత రెండేళ్లుగా అభివృద్ధి పనులు చేశారు. దీంతో గ్రామాల్లో మౌలిక వసతులు సమకూరాయి. అందుకే జాతీయస్థాయిలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ నెంబర్ వన్ గా నిలిచింది. ఈ క్రెడిట్ మాత్రం వన్ అండ్ ఓన్లీ పవన్ కళ్యాణ్.

## వాజ్ పేయి విగ్రహంతో మొదలు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విగ్రహాల రాజధానిగా రూపుదిద్దుకుంటోంది. అధికార కూటమిలోని పార్టీలు తమ నాయకులను గౌరవించుకుంటూ భారీ విగ్రహాలను ప్రతిష్టించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. బీజేపీ ఇప్పటికే అటల్, మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వాజ్‌పేయీ విగ్రహాలను ఏర్పాటు చేస్తుండగా, అమరావతిలోని వెంకటపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు సమీపంలో ఒక భారీ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పనుంది. ఈ విగ్రహ ఆవిష్కరణ ఈ నెల 25న జరగనుందని, కేంద్ర మంత్రి అమిత్ షా హాజరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. చీణాలో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ ఆధ్వర్యంలోని ఏపీ ప్రభుత్వం.. రాష్ట్ర నూతన రాజధానిలో బీజేపీ దిగ్గజ దివంగత నేత అటల్ బిహారీ వాజ్ పేయీ విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయం పెరుగుతుందని టీడీపీ భావిస్తోంది. అభివృద్ధి, సమన్వయం, ప్రజాస్వామ్య విలువలతో కూడిన పాలనకు ప్రతిరూపంగా వాజ్‌పేయిని భావిస్తూ.. అదే దిశలో అమరావతిని ముందుకు నడిపించాలన్న సందేశం ఇందులో ప్రతిఫలిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వాజ్ పేయీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా వెంకటపాలెంలో ఏర్పాట్ల చేయబోయే వాజ్‌పేయి విగ్రహ ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీ.వీ.ఎన్. మాధవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో అమరావతిలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమరావతిలో ఏర్పాటు చేస్తున్న తొలి విగ్రహం వాజ్‌పేయిదే కావడం గర్వకారణమని చెప్పారు. అందరికీ స్ఫూర్తి, ప్రేరణ కలిగించేలా వాజ్‌పేయి విగ్రహం ఉండబోతుందని మాధవ్ పేర్కొన్నారు. 14 అడుగుల ఎత్తులో కాంస్యంతో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మాధవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఢిల్లీలోని ఇతర కార్యక్రమాల కారణంగా హాజరుకావడం లేదని చెప్పారు.

# వై.ఎస్.జగన్ అక్రమాస్తుల కేసు మళ్లీ మొదటికి

**విజయవాడ, డిసెంబర్ 24, :**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసు దశాబ్ద కాలంగా తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లోనే కాకుండా, న్యాయ వ్యవస్థలోనూ ఒక సంచలనంగా మారింది. 2011లో ప్రారంభమైన ఈ కేసు విచారణ, అనేక మలుపులు తిరుగుతూ నేటికీ ఒక కొలిక్కి రాలేదు. తాజాగా నాంపల్లి సీబీఐ కోర్టు ప్రధాన న్యాయమూర్తి టి. రఘురాం బదిలీ అవ్వడం, ఆయన స్థానంలో కె. పట్టాభిరామారావు నియామకం జరగడంతో ఈ కేసు విచారణ మళ్లీ మొదటికి వచ్చిందనే చర్చ మొదలైంది. ఈ కేసు విచారణ నత్తనడకన సాగడానికి అనేక కారణాలున్నాయి. కేసు విచారణలో ఎదురవుతున్న అతిపెద్ద అవరోధం న్యాయమూర్తుల బదిలీలు. జగన్ అక్రమాస్తుల కేసులో వేల పేజీల డాక్యుమెంట్లు, వందలాది సాక్ష్యాలు, 11 ఛార్జ్‌షీట్లు ఉన్నాయి. ఒక న్యాయమూర్తి ఈ కేసు పూర్వాపరాలను అర్థం చేసుకుని, విచారణను ఒక దశకు తీసుకొచ్చే సమయానికి వారు బదిలీ అవుతున్నారు. కొత్తగా వచ్చే న్యాయమూర్తి మళ్లీ మొదటి నుండి కేసును అధ్యయనం చేయాల్సి రావడం వల్ల విచారణ ప్రక్రియ నిరంతరం జాప్యం అవుతోంది. సీబీఐ ఈ కేసులో దాదాపు 11 ప్రధాన ఛార్జ్‌షీట్లు దాఖలు చేసింది. ఇందులో పెట్టుబడులు, క్విడ్ ప్రో కో భూ కేటాయింపులు వంటి అనేక అంశాలు ముడిపడి ఉన్నాయి. నిందితులు తమపై ఉన్న ఆరోపణలను కొట్టివేయాలని కోరుతూ డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలు చేయడం వల్ల ప్రధాన విచారణ ప్రారంభం కావడం లేదు. అంతేకాక, విచారణ జరుగుతున్న ప్రతిసారీ ఏదో ఒక సాంకేతిక కారణాన్ని చూపుతూ అనుబంధ పిటిషన్లు వేయడం వల్ల కోర్టు సమయం వృధా అవుతోంది. కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ , ఈడీ ( లపై కూడా పలు విమర్శలు ఉన్నాయి. విచారణను వేగవంతం చేయడంలో ఈ సంస్థలు విఫలమవుతున్నాయని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. రాజకీయ ఒత్తిళ్లు లేదా వ్యూహాత్మక జాప్యం వల్లనే సీబీఐ కోర్టులో గట్టిగా వాదనలు వినిపించడం లేదనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాలనాపరమైన కారణాలను చూపుతూ వ్యక్తిగత హాజరు నుండి



మినహాయింపు పొందేవారు. ప్రధాన నిందితులు కోర్టుకు హాజరు కాకపోవడం, వారి తరపు న్యాయవాదులు వాయిదాలు కోరడం వల్ల విచారణ ముందుకు సాగడం లేదు. సీబీఐ కోర్టులో విచారణ జరుగుతున్నప్పుడు, నిందితులు ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించి స్టే తీసుకురావడం లేదా విచారణపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం వల్ల విచారణ ప్రక్రియ నిలిచిపోతోంది. ఒక ఛార్జ్‌షీట్‌పై విచారణ జరుగుతున్నప్పుడు మరొక దానిపై స్టే రావడం వల్ల గందరగోళం ఏర్పడుతోంది. న్యాయమూర్తి కె. పట్టాభిరామారావు బాధ్యతలు చేపట్టడంతో, ఈ కేసు మరోసారి కీలకాంశంగా మారింది. అయితే, కొత్త న్యాయమూర్తి ఈ భారీ కేసును ఎంత వేగంగా అర్థం చేసుకుంటారు, దర్యాప్తు సంస్థలు ఎంతటి సహకారాన్ని అందిస్తాయి అనే దానిపైనే ఈ కేసు భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సామాన్య ప్రజల్లో న్యాయ వ్యవస్థపై నమ్మకం కలగాలంటే, ఇలాంటి కీలక కేసుల్లో విచారణ కాలపరిమితితో కూడి ఉండాలని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సిబిఐ వలలో టిడిపి మాజీ ఎంపీ వారసులు!




**తిరుపతి, డిసెంబర్ 24, :**
దివంగత డీకే ఆదికేశవుల నాయుడు పేరు మరోసారి ప్రముఖంగా వినిపించింది. ఆయన వారసులు సిబిఐ వలలో పడ్డారు. 2019లో జరిగిన రియల్టర్ రఘునాథ్ అనుమానాస్పద మృతి కేసులో ఆది కేశవులు కుమారుడు డీకే శ్రీనివాస్, కుమార్తె కల్పజాను సిబిఐ అధికారులు అరెస్టు చేశారు. వీరితోపాటు అప్పటి డిఎస్పి మోహన్ ను కూడా అదుపులో తీసుకున్నారు. రఘునాథ మృతి వెనుక ఆర్థిక లావాదేవీలు, బెదిరింపులు ఉన్నాయన్న ఆరోపణలపై సుదీర్ఘ దర్యాప్తు కొనసాగింది. అందులో భాగంగానే ఈ అరెస్టులు జరిగాయి. రాజకీయంగా దూరంగా ఉన్న డీకే కుటుంబం ఇప్పుడు ఈ ఘటనతో మళ్లీ వెలుగులోకి వచ్చింది. 2019 నాటి కేసు ఇది. డీకే ఆదికేశవులు నాయుడుకు సన్నిహితుడు రఘునాథ్. ఆయన అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మొదట బెంగళూరు పోలీసులు దర్యాప్తు చేశారు. ఆ తర్వాత బాధితులు హైకోర్టును ఆశ్రయించడంతో దర్యాప్తును సిబిఐ చేశారు. సుప్రీంకోర్టు సైతం సీబీఐ దర్యాప్తునకు ఓకే చెప్పడంతో రంగంలోకి దిగిన అత్యున్నత విచారణ సంస్థ ఈ కేసులో విచారణ చేపట్టింది. అందుకే కీలక అరెస్టులు జరిపినట్లు తెలుస్తోంది. టిటిడి చైర్మన్ పోస్ట్ తో పాటు తిరుపతి ఎంపీగాను పనిచేశారు డీకే ఆదికేశవులు నాయుడు. సుదీర్ఘకాలం టిడిపిలోనే పనిచేశారు. డీకే ఆదికేశవుల నాయుడుకు కర్ణాటకలోవిలువైన ఆస్తులు ఉండేవట. బెంగళూరు తో పాటు ఇతర ప్రాంతాల్లో భారీగా ఆస్తులు ఉండేవని తెలుస్తోంది. మరోవైపు రఘునాథ్ కూడా బెంగళూరు పరిసర ప్రాంతాల్లో స్థితిమంతుడుగా ఉండేవారు. 2013లో ఆదికేశవులు మృతి చెందిన తర్వాత రఘునాథ్ ఆయనకు చెందిన అనేక ఆస్తులను తన ఆధీనంలోకి తీసుకున్నారు. వాటిని తమ పేర్ల మీద బదలాయించాలని.. తండ్రి ఆస్తులకు తాము వారసులమని అప్పట్లో శ్రీనివాస్, కల్పజ, మరికొందరు రఘునాథ్ తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2019 మే లో రఘునాథ్ అనుమానాస్పద స్థితి లో మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే నిందితులుగా ఉన్న ఆది కేశవులు వారసులు పోలీసులపై ఒత్తిడి తెచ్చి దర్యాప్తును నీరుగాచుతున్నారని మృతుడి బంధువులు ఆరోపించారు. ఈ కేసును సిబిఐ కి బదలాయించాలంటూ కర్ణాటక కోర్టుకు ఆశ్రయించారు. సిబిఐ రంగంలోకి దిగడంతో వీరి అరెస్టు జరిగింది. డీకే ఆదికేశవులు టిడిపి నుంచి ఎంపీ అయ్యారు. టీటీడీ చైర్మన్ గాను వ్యవహరించారు.

# గొల్లపూడిలో శాటిలైట్ రైల్వేస్టేషన్...

**విజయవాడ, డిసెంబర్ 24,**
గొల్లపూడిలో కొత్త శాటిలైట్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎంపీలు కేశినేని శివనాథ్, దగ్గుబాటి పురందేశ్వరి రైల్వేమంత్రిని కోరారు. దీనివల్ల విజయవాడ స్టేషన్‌పై భారం తగ్గుతుందని, అమరావతి కనెక్టివిటీ పెరుగుతుందని తెలిపారు. అలాగే, కొండపల్లి రైల్వే స్టేషన్ వద్ద నీటి సమస్యను పరిష్కరించి, రైళ్ల రాకపోకలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలపై రైల్వే మంత్రి నిర్ణయం కీలకం కానుంది. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా శాటిలైట్ రైల్వే స్టేషన్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. గొల్లపూడి సమీపంలో శాటిలైట్ రైల్వేస్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానిక ఎంపీ కేశినేని శివనాథ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరారు.. వినతిపత్రం సమర్పించారు. గొల్లపూడిలో శాటిలైట్/హాల్ట్ రైల్వేస్టేషన్ ఏర్పాటు చేస్తే విజయవాడ రైల్వేస్టేషన్ పై భారం తగ్గుతుందని ఎంపీలు వివరించారు. ఈ శాటిలైట్ స్టేషన్ ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం బల్బ్‌లైన్స్ చుట్టూ ఖాళీ స్థలాలున్నాయని, వాటిని రైల్వే అవసరాలకు సులభంగా సేకరించవచ్చని రైల్వేమంత్రికి వివరించారు. ఈ ప్రాంతం కొత్త రైలు, వాయుమార్గాలతో అనుసంధానం కానుందని.. అమరావతి రైల్వేలైన్ నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. ఈ ప్రాంతం విజయవాడ నగరానికి అన్ని సౌకర్యాలకు సెంటర్‌గా ఉంది కాబట్టి, గొల్లపూడిలో హాల్ట్/శాటిలైట్ స్టేషన్ నిర్మించాలన్నారు. అలాగే అంతేకాదు కొండపల్లి రైల్వేస్టేషన్ దగ్గర నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. కొండపల్లి రైల్వేస్టేషన్ నుంచి కృష్ణా మిల్క్ యూనియన్ వరకు రైల్వే ట్రాక్‌పై నీరు చేరకుండా నీటి నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కూడా ఎంపీలు కోరారు. ఈ రెండు సమస్యల పరిష్కారం వల్ల ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. కొండపల్లి రైల్వేస్టేషన్ నుండి విజయవాడలోని కృష్ణా మిల్క్ యూనియన్ వరకు ఉన్న రైల్వే ట్రాక్‌పై మురుగునీరు, వర్షపునీరు నిలిచిపోవడం వల్ల రైళ్ల రాకపోకలకు భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని వారు వివరించారు. చిన్నపాటి వర్షం వచ్చినా ఇక్కడ నీరు నిలిచిపోతోందని, దీనివల్ల రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని ఎంపీలు కేశినేని శివనాథ్, దగ్గుబాటి పురందేశ్వరి కేంద్రమంత్రికి తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, ట్రాక్ పక్కన డ్రైనేజీ కాలువలు, కల్వర్టులు నిర్మించి వర్షపునీరు సులభంగా వెళ్లిపోయేలా చూడాలని వారు కోరారు. ఇందుకోసం వెంటనే నిధులు కేటాయించి, పనులు త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్యల వల్ల రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, ప్రయాణికుల భద్రత కూడా మెరుగుపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మరి ఎంపీల ప్రతిపాదనలపై రైల్వే మంత్రి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. 'కొండపల్లి రైల్వే స్టేషన్ నుంచి విజయవాడలోని కృష్ణ మిల్క్ యూనియన్ వరకు ఉన్న రైల్వే ట్రాక్ వెంట మురుగునీరు, వర్షపు నీరు నిల్వ అవుతున్న సమస్యలను కూడా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవి గారికి వివరించాను. వర్షాకాలంలోనే కాకుండా సాధారణ వర్షపాతం సమయంలో కూడా శాస్త్రీయంగా రూపొందించిన డ్రైనేజ్ నెట్వర్క్, క్రాస్ డ్రైనేజ్ నిర్మాణాలు, కాలువలు అనుసంధానం లేకపోవడం వల్ల ట్రాక్ వెంట మురుగు నీరు నిల్వవుంటుందని తెలియజేశాను.. ఈ నీటి నిల్వల వల్ల స్థానిక నివాసితులు, పరిశ్రమలు ముఖ్యంగా కృష్ణ మిల్క్ యూనియన్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపాను. ఈ ప్రతిపాదనకు అమల్లోకి వస్తే విజయవాడ నగరంలో రైల్వే రవాణా మరింత సవ్యంగా మారడంతో పాటు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు, రైల్వే భద్రత, పరిశ్రమలు, స్థానిక ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని ఆశభావం వ్యక్తం చేశాను.. ఈ ప్రతిపాదనలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారు సానుకూలంగా స్పందించారు' అంటూ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.

# ఎడ్యూసిటీకి 1000 కోట్ల భూమి విరాళం

**విజయనగరం, డిసెంబర్ 24, :**
విశాఖపట్నం – విజయనగరం సరిహద్దుల్లో ఏవియేషన్ ఎడ్యు సిటీ నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. దీనికి సంబంధించి ఇటీవలే ఒప్పందం కుదిరింది. జీఎంఆర్ గ్రూప్ – మాన్సాస్ ట్రస్టు ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు చేయనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్టు కోసం మాన్సాస్ ట్రస్టు తరుపున రూ.1000 కోట్లు విలువైన 136.63 ఎకరాల భూమిని దానంగా ఇచ్చేందుకు పూసపాటి వంశీయులు అంగీకరించారు. ఈ ప్రాజెక్టుకు తమ వంశీయుడైన అలక్ మహారాజా గజపతి పేరు పేట్టాలని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు కోరుతున్నారు. పూసపాటి వంశీయులు మరోసారి తమ పెద్ద మనసు చాటుకున్నారు. భావితరాల భవిష్యత్ కోసం సుమారు రూ.1000 కోట్లు విలువైన భూమిని దానంగా అందించారు. విశాఖపట్నం – విజయనగరం సరిహద్దుల్లోఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీనిర్మాణానికి ఏపీ ప్రభుత్వం సంకల్పించిన సంగతి తెలిసిందే. జీఎంఆర్ గ్రూప్. మాన్సాస్ ట్రస్టు ఈ ప్రాజెక్టును చేపడుతున్నాయి. ఇటీవలే మంత్రి నారా లోకేష్ సమక్షంలో జీఎంఆర్ – మాన్సాస్ ఎడ్యు సిటీ ప్రాజెక్టుకు ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం 160 ఎకరాల విస్తీర్ణంలో క్యాంపస్ ఏర్పాటు చేయనున్నారు. అయితే ఈ ఏవియేషన్ ఎడ్యు సిటీ కోసం పూసపాటి వంశీయులు రూ.1000 కోట్లు విలువైన భూమిని దానంగా అందించారు. ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్టు కోసం 136.63 ఎకరాలు భూమిని అందించేందుకు మాన్సాస్ ట్రస్టు ముందుకు వచ్చింది. విశాఖ జిల్లా భీమిలి మండలం అన్నవరం వద్ద ఉన్న ఈ భూమిని ఏవియేషన్ ప్రాజెక్టుకు ఇచ్చేందుకు పూసపాటి వంశీయురాలు, అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో జీఎంఆర్ – మాన్సాస్ ఎడ్యు సిటీ ప్రాజెక్టుకు పూసపాటి రాజవంశీయుడైన అలక్ మహారాజా గజపతి పేరు పెట్టాలని అదితి గజపతిరాజు కోరారుమరోవైపు విజయనగరం జిల్లా భోగాపురం వద్దఅల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు కూడా తుది దశకు చేరుకున్నాయి. 2026 మే లేదా ఆగస్ట్ నెలల్లో భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు విమానయాన శాఖ చర్యలు చేపడుతోంది. అయితే విమానయాన రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా.. భోగాపురం సమీపంలో ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీని ఏర్పాటుచేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఏవియేషన్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల బ్రాంచ్‌లను ఇక్కడ ఏర్పాటు చేయించాలని లక్ష్యంయా పెట్టుకుంది. ఇందులో భాగంగానే రైతుల వద్ద నుంచి సేకరించిన భూమి లేదా ప్రభుత్వ భూములలో ఈ ఎడ్యు సిటీని ఏర్పాటు చేయాలని తొలుత నిర్ణయం తీసుకుంది.

# చలికాలంలో న్యాచురల్ హీటర్


వంటింటి దినుసుల్లో నువ్వులకు ప్రత్యేక స్థానం ఉంది. రుచికే కాదు.. రోగాలను నయం చేయడంలోనూ నువ్వులు 'సర్వ దోషహారిణి'గా పనిచేస్తాయని ఆయుర్వేదం చెబుతోంది. చలికాలంలో వచ్చే అనారోగ్య సమస్యలకు నువ్వులు ఒక సహజసిద్ధమైన విరుగుడు. ఎముకల బలం నుంచి మెరిసే చర్మం వరకు.. నువ్వులతో కలిగే లాభాలు అన్నీ ఇన్నీ కావు. చిన్నగా కనిపించే నువ్వుల్లో కొండంత ఆరోగ్యం దాగి ఉంది. ముఖ్యంగా చలికాలంలో శరీర రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి నువ్వులు ఎంతో దోహదపడతాయి. కేవలం ఆహార రుచిని పెంచడమే కాకుండా, శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తూ పలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి మనల్ని కాపాడతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. శరీరానికి వెచ్చదనం.. రోగాలకు విరుగుడు! ఆయుర్వేదం ప్రకారం నువ్వులకు వేడినిచ్చే గుణం ఉంది. అందుకే శీతాకాలంలో వీటిని తీసుకోవడం వల్ల శరీరం లోపల వెచ్చగా ఉంటుంది. ఇది జలుబు, దగ్గు వంటి కఫ సంబంధిత వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది. అలసట, బలహీనతను తగ్గించడంలో నువ్వులు అద్భుతంగా పనిచేస్తాయి. అందుకే ఆయుర్వేదంలో



వీటిని "సర్వ దోషహార" అని పిలుస్తారు.

మెరిసే చర్మం.. యవ్వన కాంతి! నువ్వులలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ముడతలు తగ్గి, చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. చర్మ రంగును మెరుగుపరచడంలోనూ నువ్వులు కీలక పాత్ర పోషిస్తాయి. గుండెకు రక్షణ.. కొలెస్ట్రాల్‌కు చెక్! నువ్వుల్లో ఉండే అసంతృప్త కొవ్వు ఆమ్లాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీనివల్ల రక్తపోటు నియంత్రణలో ఉండటమే కాకుండా.. గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రమాదాలు తగ్గుతాయి. ఎముకల బలం: నువ్వుల్లో కాల్షియం, మెగ్నీషియం సమృద్ధిగా ఉండటం వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. ముఖ్యంగా వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రక్తహీనత దూరం: ఇందులో ఉండే ఇనుము రక్తహీనత సమస్యను నివారిస్తుంది. మహిళలకు ఇది ఎంతో మేలు చేస్తుంది. జీర్ణక్రియ మెరుగు: పీచు పదార్థం ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం వంటి సమస్యలు తొలగిపోయి జీర్ణ వ్యవస్థ సాఫీగా సాగుతుంది. కీళ్ల నొప్పులకు చెక్: నువ్వుల నూనెతో మర్దన చేయడం వల్ల కండరాల బలహీనత తగ్గి శరీరానికి శక్తి లభిస్తుంది. చలికాలంలో నువ్వుల లడ్డూలు, నువ్వుల చట్నీ వంటి రూపాల్లో వీటిని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం మీ సొంతమవుతుంది.

# ఏఐ యుగంలో పిల్లల పెంపకం..!
# తల్లిదండ్రులు ఈ విషయాలు తెలుసుకోకపోతే కష్టమే!



మారుతున్న కాలంతో పాటు టెక్నాలజీ కూడా శరవేగంగా దూసుకుపోతోంది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాటే వినిపిస్తోంది. మన రోజువారీ పనుల నుంచి ఆఫీసు వ్యవహారాల వరకు ప్రతిచోటా ఏఐ ప్రభావం కనిపిస్తోంది. మారుతున్న కాలంతో పాటు టెక్నాలజీ కూడా శరవేగంగా దూసుకుపోతోంది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాటే వినిపిస్తోంది. మన రోజువారీ పనుల నుంచి ఆఫీసు వ్యవహారాల వరకు ప్రతిచోటా ఏఐ ప్రభావం కనిపిస్తోంది. అయితే, ఈ డిజిటల్ యుగంలో పెరుగుతున్న పిల్లల పెంపకం ఇప్పుడు తల్లిదండ్రులకు ఒక సవాలుగా మారింది. ఒకప్పుడు కేవలం స్మార్ట్‌ఫోన్లకే పరిమితమైన పిల్లలు, ఇప్పుడు ఏఐ టూల్స్‌ను వాడుతూ హోంవర్క్ నుంచి గేమ్స్ వరకు అన్నింటిలోనూ కొత్త పుంతలు తొక్కుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లలను ఏఐ యుగానికి ఎలా సిద్ధం చేయాలి? చాలా మంది తల్లిదండ్రులు టెక్నాలజీకి పిల్లలను దూరం పెట్టాలని చూస్తారు. కానీ, ఈ కాలంలో అది సాధ్యం కాని పని. ఏఐ అనేది కేవలం ఒక సాధనం మాత్రమే అని, అది మనిషికి ప్రత్యామ్నాయం కాదని పిల్లలకు వివరించాలి. ముఖ్యంగా చాట్ జీపీటీ వంటి టూల్స్‌ను హోంవర్క్ కోసం వాడుతున్నప్పుడు, అది ఇచ్చే సమాచారాన్ని గుడ్డిగా నమ్మకూడదని వారికి నేర్పించాలి. ఏదైనా విషయాన్ని సొంతంగా ఆలోచించేలా వారిని ప్రోత్సహించాలి. ప్రతి విషయాన్ని ప్రశ్నించే తత్వం అలవడితేనే వారు ఈ టెక్నాలజీని సరైన పద్ధతిలో వాడుకోగలరు. ఏఐ యుగంలో డీప్ ఫేక్ వీడియోలు, తప్పుడు సమాచారం వంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అందుకే పిల్లలకు ఇంటర్నెట్ భద్రత గురించి చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాలి. ఏది నిజం? ఏది నకిలీ? అనే వ్యత్యాసాన్ని గుర్తించేలా వారిని తీర్చిదిద్దాలి. అలాగే, వేరొకరి కంటెంట్‌ను ఏఐ ద్వారా కాపీ కొట్టడం అనైతికమని, అది నేరమని వారికి స్పష్టంగా చెప్పాలి. డిజిటల్ ప్రపంచంలో వారు వదిలివేసే ప్రతి అడుగు వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని హెచ్చరించడం అవసరం. ఏఐ ఎన్ని పనులు చేసినా, మనిషికి ఉండే సహజ సిద్ధమైన సృజనాత్మకత దానికి ఉండదు. అందుకే పిల్లల్లోని క్రియేటివిటీని వెలికితీయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. కేవలం టెక్నాలజీపైనే ఆధారపడకుండా పెయింటింగ్, స్పోర్ట్స్, మ్యూజిక్ వంటి ఇతర వ్యాపకాలపై కూడా దృష్టి పెట్టేలా చూడాలి. ఏఐని ఒక అసిస్టెంట్‌గా వాడుకుంటూ, తమ ఆలోచనలకు కొత్త రూపం ఇచ్చేలా వారిని ప్రోత్సహించాలి.

యంత్రాలతో గడిపే సమయం పెరిగే కొద్దీ పిల్లల్లో సామాజిక నైపుణ్యాలు తగ్గే అవకాశం ఉంది. అందుకే ఇంట్లో అందరూ కలిసి భోజనం చేయడం, వారితో మనసు విప్పి మాట్లాడటం వంటివి చేయాలి. ఎదుటివారి భావాలను అర్థం చేసుకోవడం, టీమ్ వర్క్ వంటి మానవీయ విలువలు ఏఐ నేర్పించలేదు, అవి తల్లిదండ్రుల ద్వారానే పిల్లలకు అందుతాయి. టెక్నాలజీ ప్రపంచంలో వారు రోబోల్లా మారకుండా, మంచి వ్యక్తులుగా ఎదిగేలా చూడాల్సిన బాధ్యత పెద్దలపైనే ఉంది. మొత్తానికి, ఏఐని చూసి భయపడకుండా, దానిని ఒక అవకాశంగా మార్చుకునేలా పిల్లలను సిద్ధం చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలి.

# సీసీటీవీ కెమెరా ఈ దిశలో ఉంటే కొంప మునిగినట్టే

ప్రస్తుతం ఎక్కడ చూసినా సీసీటీవీ కెమెరాలు సాధారణమయ్యాయి. అయితే వాస్తు ప్రకారం వీటిని తప్పుడు దిశలో అమర్చడం వల్ల ఇంట్లో అశాంతి, ఆర్థిక నష్టాలు కలుగుతాయి. ఈశాన్య దిశ కెమెరాలకు శ్రేష్ఠమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుత కాలంలో భద్రత కోసం ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, వ్యాపార సంస్థల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం కామన్‌గా మారింది. అయితే వీటిని ఎక్కడ పడితే అక్కడ అమర్చడం వల్ల వాస్తు దోషాలు కలిగే అవకాశం ఉందని మీకు తెలుసా? తప్పుడు దిశలో ఉంచిన కెమెరా మీ ఇంట్లో అశాంతికి, ఆర్థిక నష్టాలకు దారితీస్తుందని వాస్తు నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాస్తు శాస్త్రం ప్రకారం.. ఆగ్నేయం , నైరుతి, పశ్చిమ లేదా వాయువ్య దిశలలో సీసీటీవీ కెమెరాలను ఉంచడం మంచిది కాదు. ఈ దిశల్లో కెమెరాలు ఉండటం వల్ల కుటుంబ సభ్యుల మధ్య గొడవలు పెరగడం, మానసిక ప్రశాంతత కరువవ్వడం వంటి సమస్యలు ఎదురవుతాయి. వాస్తు నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సీసీటీవీ కెమెరాలను అమర్చడానికి ఈశాన్య దిశ అత్యంత అనుకూలమైనది. ఒకవేళ మీరు రెండు కెమెరాలను అమర్చినట్లయితే, అవి ఒకదానికొకటి ఎదురెదురుగా ఉండకుండా జాగ్రత్త పడాలి. ఇలా ఉండటం వల్ల ఇంట్లో ప్రతికూల శక్తి ఏర్పడుతుంది. నైరుతి దిశలో కెమెరాలు అమర్చడం వల్ల భద్రత పెరగడానికి బదులు, దొంగతనం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వాస్తు చెబుతోంది.



అంతేకాకుండా అనవసరపు ఖర్చులు పెరిగి ఆర్థికంగా చిక్కుల్లో పడే ప్రమాదం ఉంది. గోడౌన్లు: గోడౌన్లలో నిఘా కోసం కెమెరాలను ఉత్తర లేదా తూర్పు దిశలలో ఉంచడం ఉత్తమం. ఇది భద్రతను పెంచడమే కాకుండా వ్యాపార వృద్ధికి తోడ్పడుతుంది. వ్యాపార ప్రదేశాలు: ఆఫీసులు లేదా దుకాణాల్లో దక్షిణం లేదా నైరుతి దిశలో కెమెరాలను ఎప్పుడూ ఉంచకూడదు. దీనివల్ల వ్యాపారంలో నష్టాలు వచ్చే అవకాశం ఉంది. టెక్నాలజీ ఏదైనా వాస్తుతో జోడిస్తేనే సంపూర్ణ ఫలితాలు ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. కాబట్టి మీ ఇంటి భద్రతతో పాటు సుఖసంతోషాల కోసం కెమెరాలను సరైన దిశలో అమర్చుకోండి..

# ఒత్తిడి నుంచి బయటపడాలా.. అయితే తప్పక తినాల్సిన ఫుడ్..!

ఈ మధ్య కాలంలో చాలా మంది ఒత్తిడితో బాధపడుతున్నారు. కుటుంబ బాధ్యతలు, వర్క్ ప్రెషర్ వలన చాలా మంది ఒత్తిడితో కూడిన జీవితాన్ని గడుపుతున్నారు. అధిక ఒత్తిడి అనేది అనేక అనారోగ్య సమస్యలకు కారణం అవుతుంది. అందుకే ఒత్తిడి లేకుండా ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని చెబుతున్నారు వైద్య నిపుణులు. డార్క్ చాక్లెట : డార్క్ చాక్లెట్ తినడం వలన ఆనందం కలగడమే కాకుండా ఇది ఒత్తిడి నుంచి త్వరగా బయటపడేలా చేస్తుందంట. ప్రతి రోజూ ఒక డార్క్ చాక్లెట్ తినడం వలన ఇది సంతోషకరమైన హార్మోన్స్‌ను విడుదల చేస్తుందంట, అంతే కాకుండా ఇందులో ఒత్తిడిని తగ్గించే యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. అందువలన ఒత్తిడితో బాధపడే వారు డార్క్ చాక్లెట్ తినడం చాలా మంచిది. చిలకడ దుంపలు : చిలకడ దుంపలు కూడా ఒత్తిడి నుంచి బయటపడేందుకు బెస్ట్ ఫుడ్ అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిలో విటమిన్ సి, పొటాషియం పుష్కలంగా ఉండటం



వలన ఇది మీలోని ఒత్తిడిని తగ్గించి, మీరు హాయిగా ఉండేలా చేస్తోందంట. గ్రీన్ టీ : చాలా మంది తలనొప్పి నుంచి బయటపడటానికి అల్లం టీ లేదా నార్మల్ టీ తాగుతుంటారు. అయితే ఒత్తిడి నుంచి బయటపడటానికి ప్రతి రోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం చాలా మంచిదంట. దీనిలో ఎల్ థియనిన్ అనే ప్రత్యేక సమ్మేళనం ఉండటం వలన ఇది మిమ్మల్ని ఒత్తిడి నుంచి బయటపడేలా చేస్తుందంట. బెర్రీస్ : ఒత్తిడితో బాధపడే వారు తమ డైట్‌లో బెర్రీస్ చేర్చుకోవడం చాలా మంచిది. బెర్రీస్‌లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. అందువలన వీటిని తినడం వలన ఇవి మిమ్మల్ని ఒత్తిడి నుంచి బయటపడేలా చేసి, ఆరోగ్యకరమైన జీవితాన్ని అందిస్తాయి. అరటి పండు : చాలా మంది ఇష్టంగా తినే పండ్లలో అరటి పండు ఒకటి. అరటి పండ్లలో విటమిన్ బి6, పొటాషియం,ట్రిప్టోఫాన్ వంటివి పుష్కలంగా ఉండటం వలన ఒత్తిడితో బాధపడే వారు, ప్రతి రోజూ అరటి పండు తినడం వలన ఇది మిమ్మల్ని మానసిక పరిస్థితిని మెరుగుపరుస్తుందని చెబుతున్నారు నిపుణులు.

## వాము నీటితో వంద లాభాలు



చలికాలంలో పెరిగే జలుబు, దగ్గు, శ్వాసకోశ సమస్యలకు వాము నీరు దివ్యౌషధం. భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ సూచించిన ఈ చిట్కాను ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. ఇది శ్వాసను మెరుగుపరచడంతో పాటు జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అయితే కొన్ని జాగ్రత్తలు తప్పక పాటించాలి. చలి పెరగడం, కాలుష్యం కోరలు చాచడంతో ప్రస్తుతం ప్రతి ఇంట్లో జలుబు, దగ్గు, శ్వాసకోశ సమస్యలు సర్వసాధారణం అయిపోయాయి. ఇలాంటి సమయంలో ఇంగ్లీష్ మందుల కంటే మన వంటింట్లో లభించే దేశీ చిట్కాలు అద్భుతంగా పనిచేస్తాయి. ముఖ్యంగా భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ సూచించిన వాము నీరు చలికాలపు అనారోగ్యాలకు రామబాణంలా పనిచేస్తుంది. వాము నీరు ఎలా తయారు చేయాలి?వాము నీటి తయారీ చాలా సులభం. దీన్ని ఇంట్లోనే 5 నిమిషాల్లో సిద్ధం చేసుకోవచ్చు..ఒక కప్పు నీటిని తీసుకుని బాగా మరిగించండి.మరిగే నీటిలో ఒక టీస్పూన్ వాము వేయండి.వాములోని ఔషధ గుణాలు నీటిలోకి దిగేలా 5 నుండి 10 నిమిషాల పాటు తక్కువ మంట మీద మరిగించండి.ఆ తర్వాత నీటిని వడకట్టి, గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగాలి. శ్వాసకోశ క్లీనర్: వాములోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శ్వాసనాళాల్లో పేరుకుపోయిన శ్లేష్మాన్ని కరిగించి, శ్వాస తీసుకోవడం సులభతరం చేస్తాయి. జీర్ణక్రియకు ప్రాణం: ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగడం వల్ల గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు దూరమై జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రోగనిరోధక శక్తి: ఆయుర్వేదం ప్రకారం వాము నీరు శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.వాము నీరు ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ కొన్ని జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి: అతిగా వద్దు: వాము స్వభావం వేడి కాబట్టి అతిగా తాగితే కడుపులో మంట లేదా ఎసిడిటీ రావచ్చు. రోజుకు 1 లేదా 2 సార్లు మాత్రమే తీసుకోవడం ఉత్తమం.

## శీతాకాలంలో వీటిని తిన్నారో సమస్యలు కొని తెచ్చుకున్నట్లే..



చలికాలం రాగానే మన మనసు వెచ్చని, తీపి పదార్థాల వైపు మళ్లుతుంది. అయితే చలి నుంచి రక్షణ ఇస్తాయని మనం భావించే కొన్ని సంప్రదాయ, ప్యాకేజ్డ్ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడమే కాకుండా బరువు పెరగడానికి, జీర్ణ సమస్యలకు కారణమవుతాయి. పూణేకు చెందిన క్లినికల్ న్యూట్రిషనిస్ట్ అమిత గాద్రే చలికాలంలో నియంత్రించాల్సిన 5 ఆహారాల గురించి కీలక హెచ్చరికలు జారీ చేశారు. ఆమ్లా క్యాండీ: ఉసిరిలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుందని అందరూ ఆమ్లా క్యాండీలను తింటారు. కానీ ఇవి చక్కెర పాకంలో నానబెట్టి తయారు చేస్తారు. అధిక చక్కెర వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. తాజా ఉసిరిని తురిమి పప్పులు, చట్నీలు లేదా సలాడ్లలో వేసుకోండి. చక్కెర లేని సహజ పోషకాలను పొందండి. చ్యవన్‌ప్రాష్: రోగనిరోధక శక్తి పెంచుతుందని చాలామంది చ్యవన్‌ప్రాష్‌ను వాడుతుంటారు. కానీ ఇందులో చక్కెర శాతం చాలా ఎక్కువ. తాజా పండ్లు, కూరగాయల కంటే ఇందులో యాంటీఆక్సిడెంట్లు తక్కువగా ఉంటాయి. వేడివేడి ఇంటి వంటలు, కూరగాయల సూప్‌లు తాగండి. ఇవి ఎటువంటి చక్కెర లేకుండా శరీరానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్లను అందిస్తాయి. డ్రై ఫ్రూట్స్ లడ్డులు: చలికాలంలో శక్తి కోసం డ్రై ఫ్రూట్స్ లడ్డులు తినడం ఆనవాయితీ. కానీ వీటిలో నెయ్యి, బెల్లం కలపడం వల్ల కేలరీలు భారీగా పెరుగుతాయి. ఒక్కో లడ్డులో దాదాపు 200 కేలరీలు ఉంటాయి. ఇది శరీరంలో కొవ్వు పెరగడానికి దారితీస్తుంది. లడ్డుకు బదులుగా ఒక చిన్న గుప్పెడు నట్స్ తీసుకోండి. కేలరీలు పెరగకుండా పోషకాలు అందుతాయి. రెడీ-టు-ఈట్ ప్యాకేజ్డ్ సూప్‌లు: ప్యాకెట్లలో దొరికే ఇన్‌స్టంట్ సూప్‌లు కేవలం 2 నిమిషాల్లో తయారవుతాయి. కానీ ఇవి అత్యంత ప్రమాదకరం. వీటిలో సోడియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును పెంచి శరీరం ఉబ్బేలా చేస్తుంది. ఇంట్లోనే కూరగాయలు, కాయధాన్యాలతో తాజా సూప్‌లను తయారు చేసుకోండి. ఇవి శరీరానికి వేడిని, ఫైబర్‌ను అందిస్తాయి. నెయ్యి అతిగా వాడటం: నెయ్యి ఆరోగ్యకరమైనదే కానీ చలికాలంలో మనం శారీరక శ్రమ తక్కువగా చేస్తాం కాబట్టి మోతాదు మించకూడదు. అధిక నెయ్యి వాడటం వల్ల శరీరంలో కేలరీలు పేరుకుపోయి బరువు పెరుగుతారు. నెయ్యి వాడకాన్ని పరిమితం చేసి, సమతుల్యమైన, తేలికపాటి ఆహారం తీసుకోవడంపై దృష్టి పెట్టండి.

## సాయంత్రం వేళల్లో ఈ తప్పులు చేస్తున్నారా?



చల్లని సాయంత్రాల్లో వేడి వేడిగా.. నోటికి రుచిగా ఉండే.. స్నాక్స్ తినడం చాలా మందికి అలవాటు. దాదాపు అందరికీ సాయంత్రాల్లో 5 నుంచి ఆరు గంటల మధ్య ఆకలితో ఉంటుంది. ఈ ఆకలి సాధారణంగా మనం ఆఫీసులో ఉన్నప్పుడు లేదా ఆఫీసు నుండి బయటకు వెళ్ళినప్పుడు వస్తుంది. చల్లని సాయంత్రాల్లో వేడి వేడిగా.. నోటికి రుచిగా ఉండే.. స్నాక్స్ తినడం చాలా మందికి అలవాటు. దాదాపు అందరికీ సాయంత్రాల్లో 5 నుంచి ఆరు గంటల మధ్య ఆకలితో ఉంటుంది. ఈ ఆకలి సాధారణంగా మనం ఆఫీసులో ఉన్నప్పుడు లేదా ఆఫీసు నుండి బయటకు వెళ్ళినప్పుడు వస్తుంది. ఆ సమయంలో రోడ్డు పక్కన ఏది దొరికితే అది తొందరపడి తినేస్తుంటారు. అయితే ఈ అలవాటు అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమయంలో తీసుకునే వేయించిన ఆహారాలు, తీపి ఆహారాలు ఎక్కువ నష్టాన్ని కలిగిస్తాయి. రుచి పేరుతో జీర్ణక్రియ, జీవక్రియకు ఆటంకం కలిగించే ఈ విధమైన స్నాక్స్‌కి దూరంగా ఉండటమే మంచిది. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల తర్వాత సమోసాలు, జిలేబీలు, పానీపూరి, వడ పావ్, కచోరీ, వేయించిన మోమోలు, గోలీ భేల్ తినకూడదు. రోజంతా డైటింగ్ చేస్తూ సాయంత్రం వేళల్లో అలాంటివి తీసుకుంటే ఇది ఖచ్చితంగా బరువు పెరగడానికి, కడుపు సంబంధిత ఆరోగ్య సమస్యలకు దారి తీస్తాయి. బదులుగా ఆరోగ్యకరమైన పండ్లు, ఇంట్లో తయారు చేసిన స్నాక్స్ తినడానికి ప్రయత్నించండి.

# మాసీవ్ బ్లాక్ బస్టర్‌కు సీక్వెల్ రాబోతోంది!



మలయాళ ఇండస్ట్రీతో పాటు తమిళ, తెలుగు భాషల్లోనూ ప్రామిసింగ్ హీరోగా పేరు తెచ్చుకున్న మలయాళ యంగ్ స్టార్ దుల్కర్ సల్మాన్. మలయాళం కంటె తెలుగులోనే ఎక్కువగా పేరు తెచ్చుకున్న దుల్కర్ వరుసగా తెలుగు సినిమాల్లో నటిస్తున్నాడు. %--%మహానటి%--% సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన దుల్కర్ %--%లక్కీ భాస్కర్%--% మూవీతో మర్చిపోలేని బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకున్నాడు. 2024 అక్టోబర్ 31న విడుదలైన ఈ మూవీ మాసీవ్ బ్లాక్ బస్టర్ అనిపించుకుంది.

వెంకీ అట్లూరి డైరెక్ట్ చేయగా ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మించారు. పాన్ ఇండియా మూవీగా ఐదు భాషల్లో ఏకంగా వంద కోట్లకు మించి వసూళ్లని రాబట్టి దుల్కర్ కెరీర్‌లోనే వన్ ఆఫ్ ది మెమరబుల్ ఫిల్మ్‌గా నిలిచిపోయింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయిన తెలుగు చిత్రాల్లో టాప్‌లో ట్రెండింగ్ అయింది. ఇప్పుడు ఈ మూవీకి త్వరలో సీక్వెల్‌ని తెరపైకి తీసుకురాబోతున్నారు. ఈ మూవీ రిలీజ్ టైమ్‌లోనే సీక్వెల్ టాక్ వినిపించింది.

అయితే దర్శకుడు వెంకీ అట్లూరి, దుల్కర్ కమిట్ అయిని ప్రాజెక్టులు పూర్తయ్యాకే దీన్ని తెరపైకి తీసుకెళ్లాలని ప్లాన్ చేశారు. ప్రస్తుతం దర్శకుడు వెంకీ అట్లూరి హీరో సూర్యతో ఓ భారీ పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుట్టాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. మరో పక్క దుల్కర్ సల్మాన్ కూడా వరుసగా సినిమాలు చేస్తున్నాడు. పవన్ సాధినేనితో %--%ఆకాశంలో ఒకతార%--%, అయామ్ గేమ్ వంటి సినిమాలు చేస్తున్నాడు. వీటితో పాటు తన 41వ ప్రాజెక్ట్‌గా %--%లక్కీ భాస్కర్ 2%--% చేయబోతున్నాడు.రీసెంట్‌గా ఈ సీక్వెల్‌కు సంబంధించిన చర్చల్లో దుల్కర్, వెంకీ అట్లూరి మధ్య జరిగాయని, చర్చలు పాజిటివ్‌గా సాగడంతో స్టోరీని లాక్ చేసి 2026 సెకండ్ హాఫ్‌లో సెట్స్‌పైకి తీసుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నారట. ప్రస్తుతం సూర్యతో వెంకీ అట్లూరి ఓ మూవీ చేస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీని వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారట.



## దిశా పటానీ: ఎల్లే కవర్‌పై చంపుతోంది



# బన్నీ - అట్లీ.. ఏంటీ మృణాల్ రోల్ అలా ఉండబోతుందా?



హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి అందరికీ తెలిసిందే. బాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆమె.. టాలీవుడ్ లో స్పెషల్ ఫ్యాన్ బేస్ దక్కించుకుందనే చెప్పాలి. సీతారామం మూవీతో తెలుగులోకి వచ్చిన ముద్దుగుమ్మ.. తన యాక్టింగ్ తో ఒక్కసారిగా ఫిదా చేశారు. సినీ ప్రియుల మదిలో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నరనడంలో డౌట్ అక్కర్లేదు.ఆ తర్వాత హాయ్ నాన్న మూవీతో మరోసారి తెలుగు మూవీ లవర్స్ ను మెప్పించారు. ఇప్పుడు డెకాయిట్ మూవీతో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. రొమాంటిక్ క్రైమ్ డ్రామాగా రూపొందుతున్న ఆ సినిమాలో అడివి శేష్ సరసన నటిస్తున్న మృణాల్ ఠాకూర్.. వచ్చే ఏడాది ఉగాది పండుగ కానుకగా థియేటర్స్ లో రానున్నారు.అయితే ఇప్పుడు డెకాయిట్ తోపాటు పలు హిందీ సినిమాల్లో నటిస్తున్న అమ్మడు.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్- కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్ లో రూపొందుతున్న మూవీలో యాక్ట్ చేస్తున్నారని వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ గా తెరకెక్కుతున్న ఆ సినిమాలో ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్లు కొన్ని నెలల క్రితం టాక్ వినిపించింది.కానీ కొన్ని రోజులుగా ఆ మూవీలో అల్లు అర్జున్ సిస్టర్ గా మృణాల్ ఠాకూర్ యాక్ట్ చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. దానిపై మూవీ టీమ్ నుంచి ఎవరూ ఎక్కడా లీక్ చేయనప్పటికీ.. వార్తలు చక్కర్లు కొడుతూనే ఉన్నాయి. మంచి స్కోప్ ఉన్న రోల్ కావడంతో ఆమె సినిమాకు ఓకే చెప్పినట్లు ఊహాగానాలు స్ప్రెడ్ అవుతున్నాయి. సినిమాలో బ్రదర్-సిస్టర్ బాండింగ్ నేపథ్యంలో వచ్చే సీన్స్ హత్తుకుంటాయని టాక్ వినిపిస్తోంది. ఆ ట్రాక్ మూవీ హైలైట్స్ లో ఒకటిగా నిలవనుందట. అందుకే స్టార్ హీరోకు చెల్లెలు రోల్ చేయడానికి కూడా మృణాల్ సిద్ధపడినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే అందులో నిజమెంత ఉందో మాత్రం ఎవరికీ తెలియదు. అసలు యాక్ట్ చేస్తున్నారో కూడా తెలియదు. దీనిపై మృణాల్ ఏమైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి.ఇక ఆ క్రేజీ ప్రాజెక్టు విషయానికొస్తే.. అల్లు అర్జున్ విభిన్నమైన పాత్రల్లో కనిపించనున్నట్లు సమాచారం. మెయిన్ ఫిమేల్ లీడ్ రోల్ లో దీపికా పదుకొణె యాక్ట్ చేస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. వారిద్దరితోపాటు పలువురు హీరోయిన్స్ నటిస్తున్నారని.. అందులో ఒకరు మృణాల్ అని వినికిడి.మాఫియా బ్యాక్ డ్రాప్ లో ఒక పవర్ ఫుల్ డాన్ కథగా సినిమాను అట్లీ తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుండగా.. సన్ పిక్చర్స్ బ్యానర్ పై అత్యంత భారీ బడ్జెట్ తో కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ ప్రారంభమవ్వగా.. ప్రస్తుతం శరవేగంగా జరుగుతోందని టాక్.